నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | మార్చి 7, 2024 | www.navatelangana.com

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నవతెలంగాణ-అంబర్‌పేట:
అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గోల్నాక డివిజన్ లోని వడ్డెర బస్తీలో రూ.15.30 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న డ్రయినేజీ పైప్‌లైన్ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ దూసరి శ్రీనివాస్ లావణ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం అంబర్ పేట డివిజన్ లోని రఘునాథ్ నగర్‌లో రూ.20 లక్షలతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లవంగు ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జాఫర్, రాజు, వాటర్ వర్క్స్ ఏఈ రోహిత్, ఎలక్ట్రికల్ ఏఈ సౌమ్య, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట:
శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి కోరారు. కాచిగూడ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం లక్ష్మీకాంత్ రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాజ్జి ఆధ్వర్యంలో పార్టీ నేతలు కలిసి అభినందించారు. కార్యక్రమంలో రాజేశ్, బబ్లీ, ఆంథోనీ, తదితరులు పాల్గొన్నారు.

అరకొర కిట్లతో ఆగమాగం

- ముషీరాబాద్‌లో 'హెల్తీ బేబీ షో' పేరిట మోడీ కిట్ల పంపిణీ
- సరిపడా కిట్లు లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగిన పలువురు తల్లులు
- ఫోటోలకే పరిమితమైన కిట్ల పంపిణీ







మోడీ కిట్ల పేరుతో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో 'హెల్తీ బేబీ షో' పేరిట బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమం చాలా మందికి నిరాశను మిగిల్చింది. అందరికీ సరిపడా కిట్లు లేకపోవడంతో తల్లిదండ్రులు వారి చిన్నారులతో కలిసి నిరాశగా వెనుదిరిగారు.

నవతెలంగాణ-ముషీరాబాద్
ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో చిన్నారులకు మోడీ కిట్లు పంపిణీ చేస్తున్నామని బీజేపీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. దాంతో చాలా మంది మహిళలు వారి చిన్నారులతో ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున కిట్ల కోసం పడిగాపులు కాస్తూ వేచి చూశారు. తీరా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్య క్రమానికి వచ్చాక ఆయన చేతుల మీదగా కొంత మందికి మాత్రమే మోడీ కిట్లను అందజేసి తర్వాత కిట్లు అయిపోయాయని తర్వాత రావాల్సిందిగా నాయకులు తెలిపారు. దాంతో గంటల తరబడి కిట్‌ల కోసం నిరీక్షించిన నిరాశే ఎదురవ్వడంతో మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి సరిపడ కిట్లు లేనప్పుడు పబ్లిసిటీ కోసం ఇంత పెద్ద ఎత్తున కార్యక్ర మాలు ఎందుకు చేపట్టారని నాయకులను ప్రశ్నించారు. పట్టుమని పదిమందికైనా ఇవ్వకుండా ఇచ్చిన వారి వద్ద బీజేపీ నాయకులు ఫోటోలు దిగుతూ పబ్లిసిటీ పిచ్చిని మరోమారు చూపెట్టారని చిన్నారుల తల్లుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎండను సైతం లెక్కచేయకుండా తమ చిన్నారులను తీసుకొని వస్తే మోడీ కిట్లు ఇస్తామని ఆశ చూపి తీరా అవి ఇవ్వకపోగా తమ ఫోటోల పిచ్చి కోసం గంటల తరబడి వేచి చూసేలా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎంతో గొప్పగా తల్లులకు న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నామని తమ ప్రసంగంలో వివరించినా కేవలం పదుల సంఖ్యలో మాత్రమే న్యూట్రిషన్ కిట్లు అందడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్తామని చెప్పడం ఎందుకు తీరా వచ్చాక లేవని చెప్పడం ఏంటని నాయకులను ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏమైనా పౌష్టికాహార కిట్లు అందించాలనుకుంటే నేరుగా చిన్నారుల తల్లిదండ్రులకు అందించాలని.. కిందిస్థాయి నాయకులు గల్లీ లీడర్లకు పెత్తనం అందజేస్తే వారు కేవలం కొంతమందికి మాత్రమే ఇస్తూ మిగిలిన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొందరు మహిళలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ చొరవ తీసుకొని చిన్నారులకు రావలసిన కిట్లను అందించకుండా కాలయాపన చేస్తున్న నాయకులను పక్కనపెట్టి నేరుగా చిన్నారుల తల్లులకు ఇంటింటికి మోడీ కిట్లు అందే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

కళా వారసత్వ సంపదను ముందు తరాలకు అందించాలి

- జస్టిస్ రామలింగేశ్వర రావు



నవతెలంగాణ-కల్చరల్
తెలుగు వారికే సొంతమైన హరి కథ ఆంధ్ర నాట్యం వంటి కళా వారసత్వాన్ని ముందు తరాలకు అందించాల్సిందని ఇందుకు ఆ కళల పరిరక్షణ అవసరమని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు అన్నారు. రవీంద్ర భారతిలోని సమావేశ మందిరం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువ కళా వాహిని నిర్వహణలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన హరికథా కళాకారిణి ఉమా మహేశ్వరికి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన కళాకృష్ణలను అక్కినేని లలిత కళా పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ రామ లింగేశ్వరరావు పాల్గొని ఇరువురికి పురస్కారం బహూకరించి మాట్లాడారు. హరికథ సకల కళల సమాహారం తెలుగు సంప్రదాయ కళను కేంద్రం గుర్తించి పద్మ అవార్డు ప్రకటించటం ఆనంద కరమ్ అన్నారు. తమిళ నాట కళాకారులకు గొప్ప గౌరవం ఉంటుందని వారి సంప్రదాయం తెలుగు వారు పాటించాలని కోరారు. కళా కృష్ణ ఆంధ్రనాట్యంలో ఎందరికో శిక్షణ ఇస్తున్నారని అభినందించారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడు తూ కళా కృష్ణ గురువు నటరాజ రామకృష్ణ ఆశయానికి అనుగుణంగా ఆంధ్ర నాట్యంను ప్రచారంలో ఉంచుతున్నారని అభినందించారు. భార్య ఉమా మహేశ్వరికి ఆయన కు ప్రభుత్వాల గుర్తింపు దక్కటం విశేషమన్నారు. కళా పోషకుడు సారిపల్లి కొండల రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళా రంగంకు వన్నె తెచ్చిన వారు ఉమా మహేశ్వరి కళా కృష్ణ అని పేర్కొన్నారు వేదిక పై రచయిత్రి డాక్టర్ కృష్ణ కుమారి, హిప్నో పద్మా కమలాకర్ సినీ జర్నలిస్ట్ ఏస్.వీ. రామా రావు తదితరులు పాల్గొనగా సంస్థ అధ్యక్షులు లంక లక్ష్మి నారాయణ స్వాగతం పలికారు. కార్యక్రమానికి తొలుత ఉమా మహేశ్వరి కుప్తంగా రుక్మిణీ కళ్యాణం హరి కథ గానం చేశారు.

వైసీపీ ప్రభుత్వానికి చుట్టాలుగా అధికారులు

- ఐదు సంవత్సరాలుగా తమ ఇంటికి అడ్డంగా గోడ నిర్మించి నిర్బంధించారు
- దళితులమని కక్ష కట్టారు
- ఆదుకోండని కవాడిగూడ సీజీఓ టవర్స్ జాతీయ హక్కుల కమిషన్ కార్యాలయం ముందు మహిళా టీచర్ ధర్నా



నవతెలంగాణ-ముషీరాబాద్
ఆంధ్రప్రదేశ్‌లో అధికారులు, న్యాయవ్యవస్థ వైసీపీ ప్రభుత్వానికి చుట్టాలుగా మారారని దళితులమని కక్షగట్టి ఐదు సంవత్సరాలుగా తమ ఇంటికి అడ్డుగా గోడను నిర్మించి నిర్బంధించారని కవాడిగూడ సీజీఓ టవర్స్ జాతీయ హక్కుల కమిషన్ కార్యాలయం ముందు అద్దంకి మండలం గాజులపాలెం స్కూల్‌లో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్నా సుధారాణి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం బొడ్డువాని పాలెం గ్రామంలో తమది దళిత కుటుంబమని తమకు ఇంటికి వెళ్లడానికి దారి లేకుండా గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మరో ఏడుగురు తమ ఇంటికి అడ్డంగా గత ఐదు సంవత్సరాల క్రితం గోడను నిర్మించి నిర్బంధించారని తెలిపారు. ఈ విషయమై ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు ఫిర్యాదు చేయగా గోడను కూల్చి వేశారన్నారు. ఆరు నెలల తర్వాత మరోమారు ఇంటికి అడ్డంగా గోడను నిర్మించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయమై ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతూ బైండోవర్ చేస్తామంటున్నారని ఏపీలో ఉంటే తనకు ప్రాణభయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యులతో బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్నానని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించాలి

- మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్‌రాజ్ మాదిగ



నవతెలంగాణ-హిమాయత్ నగర్
రాష్ట్ర హైకోర్టులో గత సంవత్సర కాలంగా ప్రభుత్వ న్యాయవాదులుగా, సహాయ న్యాయవాదులుగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా, సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులందరిని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజ్ మాదిగ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ఆయన హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హైకోర్టులో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ న్యాయవాదులుగా పని చేయడానికి అవకాశం కల్పించలేదని, గత 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మాదిగలను అడిషనల్ పీపీగా, అసిస్టెంట్ పీపీగా, జీపీగా, ఏజీపీలుగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు కోటేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విష్ణు, మాదిగ యువసేన హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఆర్.యాంటీ కరప్షన్ ఫౌండేషన్, రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ రావు బాధ్యతలు



నవతెలంగాణ-అంబర్‌పేట
అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఒక ముఖ్యమైన పరిణా మంలో, హిందూ టైగర్ ఎన్. ఆర్. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న యాంటీ కరప్షన్ ఫౌండేషన్‌కు తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడిగా భజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్ రావు నియమితులయ్యారు. యాంటీ కరప్షన్ ఫౌండేషన్ అనేది భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద నమోదిత సంస్థ. ఈ నియామకం దేశంలో అవినీతిని నిర్మూలించడం, పారదర్శకతను పెంపొందించడం కోసం శ్రీ లక్ష్మణ్ రావు యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రతి బింబిస్తుంది.

చట్ట సభలలో మహిళల ప్రాధాన్యత పెరగాలి



నవతెలంగాణ-కల్చరల్
చట్ట సభలలో మహిళా ప్రాధాన్యత పెరగాలని రాష్ట్ర శాసన సభ తొలి సభా పతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు కె.లలిత, ఎస్.శ్రీమణి, టీ. శోభా రాణి ల సత్కార సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని సత్కార అనంతరం మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభ కనపరుస్తున్నరన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాన సభ పాలక మండలి సభ్యులు భమిడి ఉష పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట
విద్యుత్ వినియోగదారుల సమ స్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యుత్ వినియోగదారుల చైర్ పర్సన్. బి.లలిత, ఫైనాన్స్ మెంబర్ కే.శోబారాణి అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట డియర్ పరిధిలోని బతుకమ్మకుంట ఎలక్ట్రిసిటీ ఎడి కార్యాలయంలో ఏడి శ్రీనయ్య ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగ వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ప్రజలకు అధికారులకు సమస్యలు ఏమైనా ఉన్నాయని స్థానిక ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు.

అధికారులు మాట్లా డుతూ నిరంతరం ప్రజల అవసరాల కోసం పనిచేస్తు న్నామని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారులను కలవచ్చని కోరారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ అధికారులు మెంబర్స్ ఇండిపెండెంట్ మెంబర్ వి. అనీల్‌రెడ్డి, డిఈ అజామాబాద్, వెంకట్ రావు, ఏఈ ప్రసా దు, ఏఈ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి



- విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ
- తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ-ముషీరాబాద్
విద్యార్థులు పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారికి డిక్షనరీలను పంపిణీ చేశారు. తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రుల పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. అలాగే రాబోయే 10 తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్త, కార్యదర్శి విజయ్, జిల్లా కార్యదర్శి మల్లేష్, జెనరల్ సెక్రటరీ, రవి, కందుకూరు మండల ప్రెసిడెంట్ భరత్, గ్రామస్తులు చిందం శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు ఏండి. అయూబ్, రోనాలిని తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలి

- సీఐటీయు సౌత్ జిల్లా నాయకులు కోటయ్య



నవతెలంగాణ-ధూల్‌పేట్
ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 57/2017, డీ.పీ.హెచ్, ఎఫ్.డబ్లుటీ.వీ.వీ ప్రకారం గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్ల వలన నిలిపిన 893 అర్హతగల స్టాఫ్ నర్సులను వెంటనే ఇవ్వాలని సీఐటీయు సౌత్ జిల్లా నాయకులు ఎల్. కోటయ్య డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో నిలిపివేసిన నర్సింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సచివాలయం రాష్ట్ర ముఖ్యమంత్రి చాంబర్‌లో వినతి పత్రం అందజేశారు. అనంతరం కమిటీ కార్యాలయంలో ఆయన నర్సులనుద్దేసించి మాట్లాడుతూ.. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎండ్ ఫ్యామిలి వెల్ఫేర్ ఎండ్ టీ.వీ.వీ, వారు 2017 నవంబర్ 8న నోటిఫికేషన్ నెం: 57/2017 ప్రకారం స్టాఫ్ నర్సు పోస్టులు 3311 ఉన్నాయని నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. కాని అందులో 2840 అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చి, బడ్జెట్ లేదనే కారణంతో 893పోస్టులు నిలిపివేయడం సరికాదన్నారు. అర్హతలు గల వారికి పోస్టింగులను ఇవ్వాలని గతంలో టీ.ఎస్. పీ. ఎస్.సీ చైర్మెన్‌కి, ఆరోగ్యశాఖ మంత్రికి వినతి పత్రాలు అందజేశారన్నారు. ఇప్పటికి 5 సంవత్సరాలు గడుస్తున్న వీరికి పోస్టింగు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైన నిలిపిన 893 స్టాఫ్ నర్సు పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు జంగయ్య, సైదులు, ఎన్. శ్రీరాములు, జి. ప్రియదర్శిని, జ్యోతి, మౌళిక, శోభ రాణి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రోరైల్ శంకుస్థాపన పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-ధూల్ పేట్
హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న శంకుస్థాపన చేయను న్న నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృం దం ఫలక్‌నుమా ఫారూఖ్ నగర్ బస్టాం డ్ వద్ద శంకుస్థాపన కోసం జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి తొలిసారిగా పాతబస్తీలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలకడానికి కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం అవుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో మెట్రో పనులను 2017 లోనే ప్రారంభించినా మజ్లీస్ పార్టీ అభ్యంతరాలతో ముందుకు సాగలేద న్నారు. కాంట్రాక్టు పనులు చేపట్టిన ఎల్ అండ్ టీ సంస్థ చేతులు యెత్తేయడంతో ఎంజీబీస్ వద్దనే మెట్రో పనులు ఆగిపోయాయని తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో పాతబస్తీలో మెట్రో రైలు పను లను వేగంగా పూర్తి చేయడానికి అధికా రులు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. పాతబస్తీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి పాతబస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నగర అధ్యక్షుడు మొహ్మద్ మూసా ఖాసీం, నాయకులు మనోజ్, అనిల్, శ్యామ్ రావు ముదిరాజ్, ఫెరోజ్, ఘనీ, జాహెద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ మహిళలకు జనాభా ప్రకారం సబ్ కోటా కల్పించాలి



- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్ నగర్
పార్లమెంట్‌లో పాసైన మహిళ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బీసీ మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు.బీసీ మహిళ ఐఖ్య వేదిక అధ్యక్షురాలు కొంగ కరుణశ్రీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ మహిళా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మహిళ బిల్లులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్య సభ, లోక్ సభలో ఆమోదం పొందిందని, మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బీసీ మహిళలు వారికి జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని కోరారు.రాజకీయ రిజర్వేషన్లను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులు అవుతారన్నారు.ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెడితే కేంద్ర ప్రభుత్వంలోని 54 లక్షల ఉద్యోగాలలో 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రాలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయన్నారు. మహిళలకు రక్షణ కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేద చట్టం, అత్యాచార, నిరోధక చట్టం, నిర్భయ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, దిశా చట్టం లాంటి 19 చట్టాలు వచ్చినప్పటికీ వారిపై అత్యాచారాలు తగ్గలేదన్నారు. స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం దోహదపడుతుందని, సినిమాలలో అసభ్యకర అంశాలు ముఖ్యంగా నగ్న, అర్ధనగ్న, సెక్స్ దృశ్యాలు పూర్తిగా నిషేధించాలని కోరారు. అట్టడుగు స్థాయి ప్రేక్షకులకు ముఖ్యంగా యువత సినిమా ప్రభావంతో ఒంటరి మహిళల పై అత్యాచారాలకు పాల్పడే స్థాయికి దృశ్యాలు ఉసిగొల్పుతున్నాయని, నేటి తరం సినిమాలు, నగ్న, అర్ధ నగ్న దృశ్యా లు యువతను చెడు దారి పట్టిస్తుందని, సమాజాన్ని ఈ అసభ్య సినిమాలే భ్రష్టు పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ సదస్సులో సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ రాజ్య సభ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా, టిజెఎస్ అధ్యక్షులు ప్రో.కె. కోదండరాం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, డి.ఎస్.పి అధ్యక్షులు విశారదన్, కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్, బీసీ సంక్షేమ సంఘం నేతలు నీల వెంకటేష్, శారదా దేవి, ఉదయ్, లావణ్య, కళ్యాణి, అరుణోదయ సాగర్, కోట్ల శ్రీనివాస్, జయంతి గౌడ్, దీపికా, రామలింగం, నందగోపాల్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ



నవతెలంగాణ-హిమాయత్ నగర్
గత 3 దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ లో చట్టబద్ధత కోసం ఏఐసీసీ, రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జన్ను కనకరాజు మాదిగ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం దళితులకు రూ.12 లక్షలు డా.బి.ఆర్.అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాదిగ లకు రెండు సీట్లు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ క్యాబినెట్ లో మాదిగ, మాదిగ ఉప కులాలకు 4 మంత్రి పదవులు కేటాయించాలని, అలాగే మాదిగల జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు కొట్టే పద్మయ్య, సిలివేరు సాంబయ్య, కందుల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా నేడు క్రైస్తవుల ప్రార్థన సమావేశం

- అఖిల భారత క్రిస్టియన్ ఐకాస అధ్యక్షులు ఎం.సాల్మన్ రాజు



నవతెలంగాణ-హిమాయత్ నగర్
తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రభుత్వ సుభిక్ష పాలన, శాంతి, సామరస్యం కోసం కుల మతాలకు అతీతంగా నేడు గురువారం ఎల్బీ స్టేడియంలో అఖిల భారత క్రిస్టియన్ ఐకాస ఆధ్వర్యంలో క్రైస్తవుల ప్రార్థనా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఐకాస అధ్యక్షులు ఎం.సాల్మన్ రాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎం.సాల్మన్ రాజు మాట్లాడుతూ ఈ ప్రార్థనా సమావేశంలో పంజాబ్ రాష్ట్రం నుంచి ప్రముఖ క్రైస్తవ ప్రవక్త భజందర్ సింగ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రార్థనలు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయని, జంట నగరాల నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, అలాగే భక్తులకు ఉచితంగా భోజనం, మంచినీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐకాస నాయకులు, బిషప్, పాస్టర్లు ఎలీషా, జస్పాల్ సింగ్, ఆనంద్, లియో, ఇజ్రాయిల్, రేనాల్డ్ మెదర్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ మహంకాళి ఏసీపీగా సర్దార్ సింగ్



నవతెలంగాణ-బేగంపేట్

మహంకాళి డివిజన్ ఏసీపీగా సర్దార్ సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిజామాబాద్, నల్లగొండతో పాటు హైదరాబాద్ సీఐడీ డీఎస్పీగా ఆయన విధులు నిర్వహించారు. తాజాగా బదిలీపై మహంకాళి డివిజన్ ఏసీపీగా వచ్చారు. ఇంతకాలం ఇక్కడ పని చేసిన రవీందర్ యాదవ్ పోలీస్ అకాడమీకి బదిలీపై వెళ్లారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని కొత్తగా ఛార్జ్ తీసుకున్న సర్దార్ సింగ్ పేర్కొన్నారు.

రవీంద్ర భారతిలో మహిళా సంబురాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్, సీతా చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఐనంపూడి శ్రీలక్ష్మి నిర్వహణలో మహిళా సంబురాలు రవీంద్ర భారతి పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో ఘనంగా జరిగాయి. ప్రముఖ మహిళామణులు, హైమావతి భీమన్న, డా. ఆలూరి విజయలక్ష్మి డా. బండా సరోజన, లక్కరాజు నిర్మల, రాణి నల్లమోతు పాల్గొన్న ఈ కార్యక్ర మంలో రంగరాజు రంగారావు రచించి, రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన చేసిన 'భారతీయ వనిత' ఆడియో ఆవిష్కరణ వైభవంగా జరిగింది. ఈ పాటకు సంగీతం సత్యదీప్ శర్మ సమకూర్చగా అమరవాది శ్రీవాత్సవ గానం చేశారు. ఆసాంతం మహిళ గొప్పతనాన్ని చాటిన ఈ పాట విని పాల్గొన్న మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు.

ఓయూలో స్విమింగ్ పూల్ ప్రారంభం ఎన్నడు ?

- పూల్ ఫ్లోర్ మరమ్మతులు ఎప్పుడు ?
- ప్రారంభించాలని కోరుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులు, ఉద్యోగులు



నవతెలంగాణ-ఓయూ

ఒక వైపు రాష్ట్రంలో, ఇటు నగరంలో ఇప్పటికే ఎండల ప్రభావం పెరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఎండలు పెరుగుతున్న క్రమంలో ఉస్మానియా విశ్వవిద్యా లయంలో ఉన్న స్విమింగ్ పూల్ (ఈత కొలను)ను ఈ నెలలోనే ప్రారంభించాల్సి ఉంది. అయితే ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారులు ఇప్పటి వరకు ఒక స్పష్టమైన తేదీని ఖరారు చేయకపోవడం గమనార్హం

విద్యార్థులకు ఉపయోగపడే వాటికి ఖర్చు చేయరా..?



విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఏది ఉపయోగకరమో ఏది అవసరమో వాటికి ఖర్చు చేయకుండా అనవసరమైన వాటికి ఓయూ వీసీ, ఖర్చు చేస్తారు. ఇలా ఇష్టారాజ్యంగా పరి పాలి స్తున్నారు. ఓయూ అధికారుల నిర్లక్ష్యంతో నేటికి స్విమింగ్ పూల్ ఓపెన్ కాలేదు. స్విమింగ్ పూల్ తో ప్రొఫెసర్స్, విద్యార్థులు, ఉద్యోగులు వేసవికాలం లో సేద తిరడానికి ఎంతో ప్రయోజన కరంగా ఉంటుంది. ఓయూ స్విమ్మింగ్ పూల్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రారంభించాలి.

– పీహెచ్డీ విద్యార్థి గడ్డం శ్రీరాం

ఫ్లోర్ మరమ్మతులు ఎప్పుడు

ఓయూ స్విమింగ్ పూల్‌లో ఫ్లోర్ టైల్స్ క్రాక్ కావడంతో పలుచోట్ల వాటర్ లీక్ అవుతోంది. దీనితో మరమ్మతులు పనులు చేపట్టాల్సి ఉంది. అయినా నేటి వరకు ఆ మరమ్మతులపై అధికారులు దృష్టి సారించలేదు. ప్రస్తుతం ఎండల ప్రభావం తీవ్రంగా పెరుగుతుండడంతో ఇప్పటికైన ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారులు స్పందించి తక్షణమే ఫ్లోర్ మరమ్మతులతో పాటుగా టైల్స్, గ్రౌటింగ్, యాసిడ్ వాష్ క్లినింగ్ లాంటి మరమ్మతుల పనులు సాధ్యమైనంత త్వరలో చేపట్టి పూర్తి చేసి స్విమింగ్ పూల్‌ను జాప్యం చేయకుండా వెంటనే ప్రారంభించడానికి చర్యలు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు, ప్రొఫెసర్స్, ఉద్యోగులు కోరుతున్నారు. స్విమ్మింగ్ పూల్ కొంత మేరకు విద్యార్థులు, ప్రొఫెసర్స్, ఉద్యోగులు సేద తీరేందుకు అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఈ పూల్ ఉదయం 4 షెషన్స్, సాయంత్రం 3 సెషన్స్ జరిగేవి.. దీని ద్వారా సుమారు 600 నుంచి 800 మంది వరకు ఇక్కడ గతంలో స్విమింగ్ చేశారు.

ఏప్రిల్ మెదటి వారంలో ప్రారంభానికి చర్యలు



ఇటీవలే మరమ్మతు పనులకు ఓయూ బిల్డింగ్ డివిజన్ నుంచి అనుమతి వచ్చింది. వెంటనే మరమ్మతుల పనులు చేపట్టి, వీసీ అనుమతితో ఏప్రిల్ మెదటి వారంలో ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

– ఫిజికల్ ఎడ్యుకేషన్ డెరైక్టర్ ప్రొ.రాజేష్ కుమార్

'ఉన్నత విద్యలో నాణ్యత అవసరం'



నవతెలంగాణ-ఓయూ

ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు నిరంతర, సమగ్ర మూల్యాంకనం అవసరమని ఓయూ ఓఎస్డీ ప్రొ. బి. రెడ్యానాయక్ అన్నారు. ఓయూలోని వాణిజ్య విభాగం ఏర్పాటు చేసిన డిపార్ట్ మెంట్ వార్షిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ప్రవేశపెట్టిన సీసీఈ గురించి వివరించారు. ఇందుకు సబంధించి విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన పలు సందేహా లను నివృత్తి చేశారు. సీసీఈ అమలు, పర్యవేక్షణ కోసం ఓయూలో ఉన్న యంత్రాంగం పట్ల అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ. బి. శ్రీనగేష్ అవగాహన కల్పించారు. కామర్స్ హెడ్ డి. చెన్నప్ప మాట్లాడుతూ కామర్స్ లో ఎంకాం కంప్యూటర్ అప్లికేషన్స్, ఎంకాం బిజినెస్ అనలిటిక్స్ రెండు కొత్త పీజీ కోర్సులు ప్రవేశపెడుతున్నట్టు వెల్లడించారు. మరో కొత్త యూజీ కోర్సు బీకాం బిజినెస్ స్టడీస్ అందుబాటులోకి రానుందని తెలిపారు. యూనివర్సిటీ ఆమోదంతో 521 మంది పీజీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ పొడిగిం చేందుకు పలు వాణిజ్య సంస్థలు అంగీకరించాయని తెలిపారు. కామర్స్ ప్యాకల్టీ డీన్ ప్రొ. ఎం గంగాధర్ మాట్లాడుతూ. కొత్త కోర్సుల ప్రవేశం, ఉన్నత విద్యారంగంలో అభి వృద్ధి చెందుతున్న తీరు గురించి వివరించారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ కామర్స్ చైర్మెన్ ప్రొ. కె. కృష్ణ చైతన్య మాట్లాడుతూ. 2021, 2022, 2023 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఎం.కావమ్ ఫలితాల విశ్లేషణను సమర్పించారు. ప్రొ. వి. అప్పారావు మాట్లాడుతూ వాణిజ్య విద్యలో ట్రెండ్‌లు, వాణిజ్య విభాగం బలాలు, విశ్వవిద్యాలయ విద్యా కార్యకలాపాలలో వారి పాత్రను హైలైట్ చేయడంతో పాటు దాని సవాళ్లను చర్చించారు. కాన్ఫరెన్స్ కన్వీనర్ ప్రొ. సివి రంజని స్వాగతోపన్యాసం చేసి కృతజ్ఞతలు తెలిపారు. సెమినార్‌లో వాణిజ్య విభాగంప్రొ. ఐ.శేఖర్, ప్రొ. జె.రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఇంటరాక్టివ్ సెషన్ లో పాల్గొన్నారు.

పసుపు నీళ్లతో 'జీహెచ్‌ఎంసీ'ని శుభ్రం చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్‌ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధానకార్యాలయం వద్ద నిరసనకు దిగారు. అయితే ఇందుకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ నిరసన నిర్వహించారు. జీహెచ్ఎంసీ మురికిపట్టిందని కాంగ్రెస్ కార్పొరేటర్లు విమర్శిస్తూ పసుపు నీళ్లతో జీహెచ్ఎంసీని శుభ్రం చేశారు. కార్పొరేటర్ విజయ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్,కాంగ్రెస్ జి.హెచ్.ఎం.సి ఫ్లోర్ లీడర్ రాజశేఖర రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డిలు మాట్లాడుతూ 2015 లో లక్షన్నర ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులుంటే 2020 నాటికి 25లక్షలు అయ్యాయని తెలిపారు. అయినా వాటిని పరిష్కరించకుండా పెండింగులో పెట్టి ఈరోజు ప్రజలను తప్పుదోవ పాటించేవిధంగా ధర్నాలు చేయడం దయ్యాలు నీతులు వల్లించినట్టు ఉందని అన్నారు. ఎల్‌ఆర్ఎస్ పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, పెద్దఎత్తున డబ్బులను వసూళ్లు చేసిందని ఆరోపించారు. డబ్బులను దోచుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలను జీరో చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ చేయలేని పని కాంగ్రెస్ చేసి చూపిస్తోందని తెలిపారు.

ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా చేయాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- మైత్రివనం చౌరస్తాలో భారీ ధర్నా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని, లేదంటే న్యాయ పోరాటం చేస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం అమీర్‌పేటలోని మైత్రివనం వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద కుటుంబాలను ఇబ్బందులు పెట్టొద్దనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎల్ఆర్ఎస్ జోలికి వెళ్లలేదని పేర్కొన్నారు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పడంతో పాటు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని మరిచి ఎల్ఆర్ఎస్ పేరుతో 25 లక్షల కుటుంబాలపై ఆర్థికభారం మోపి రూ. 20 వేల కోట్ల వరకు దోపిడీ చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. నాడు ఎల్ఆర్ఎస్ పై మాట్లాడిన నేటి మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని, అప్పటి వరకు ప్రభుత్వం పై ఆందోళన కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం హెచ్ఎండీఏ కార్యాలయంలో బీఆర్ఎస్ సికింద్రా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, ఆకుల రూప, పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు విజయ డైరీలో ఉచిత ఐ క్యాంప్

నవతెలంగాణ-ఓయూ

విజయ డైరీ ఉద్యోగులు, కార్మికులకు గురువారం ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు లాలాపేట్ విజయ డైరీ ఆవరణలో ఉచిత ఐ చెకప్ నిర్వహించనున్నట్టు అధికారులు ఒక ప్రకటన లో పేర్కొన్నారు.



నిర్మాణాలను తొలగించవద్దని ఎమ్మెల్యే నిరసన

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లో నిర్మాణాలను తొలగించవద్దని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నిరసన తెలిపారు. బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆఫీసులో జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆయన కలిసి పేదల షాపుల తొలగింపును ఆపాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జీహెచ్ఎంసి ఆఫీస్ ముందు యూసుఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వెంగల్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదేప్యరావు విజయ్, డివిజన్ అధ్యక్షులు ప్రదీప్, సంజీవ్, విజయ్‌కుమార్, కో ఆర్డినేటర్ విజయ్ సింహారెడ్డి, జావీద్, స్థానిక సీనియర్ నాయకుడు విజయకుమార్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ధర్నా నిర్వహించారు.



మోండా మార్కెట్ డివిజన్ లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. మంగళవారం జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో పాటు వివిధ విభాగాల అధికారులతో కలిసి మోండా మార్కెట్, 31బస్టాప్, రెజిమెంటల్ బజార్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తెచ్చారు. కమిషనర్ వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని కమిషనర్ సూచించారు.

నవతెలంగాణ-బేగంపేట

ఓయూలో తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ ఆవిర్భావం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వేదికగా రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్పీ) ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా లా మాజీ డీన్ ప్రొ. గాలి వినోద్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు రాజారాం యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు ఎన్నో త్యాగాలు చేసినప్పటికి విద్యార్థులకు తగినంత రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. దళిత,గిరిజన,బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక తెలంగాణే దెయ్యం గా విద్యార్థి సంఘాలు పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నీళ్ళు,నిధులు,నియామకాల పేరిట తెలంగాణ సమాజానికి ద్రోహం చేసిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాలు కొనసాగిస్తే టీఎస్పీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్నారు. సామాజిక తెలంగాణే లక్ష్యంగా టీఎస్పీ మార్గదర్శకం చేస్తుందన్నారు. భవిష్యత్ కార్యచరణను త్వరలో ప్రకటిస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు ఓరుగుంటి వెంకటేశ్వర్లు, విద్యార్థి జేఏసీ నాయకులు. నల్లగొండ అంజి, పాల్వాయి నగేష్, ఆజాద్, చిరంజీవి, ఎస్ఎం శ్రీకాంత్, వలిగొండ నరసింహ,పల్లపు చందు,శివ,నక్క పద్మలత, ఏఐఎస్ఎఫ్ ఉదయ్ కుమార్,అంస నామ సైదులు, ఎంఎస్ఎఫ్ శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ వికాస్, సలీం, టీఎస్పీ నాయకులు వడ్డె గణేష్,వెంపటి సురేష్, వడ్డేపల్లి సందీప్,నూకల మధు తదితరులు పాల్గొన్నారు.

సంగీతంతో మానసిక ఉల్లాసం

- ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్



నవతెలంగాణ-బంజారా హిల్స్

మానసిక ఉల్లాసానికి సంగీతం ఎంతగానో దోహదం చేస్తుందని ప్రముఖ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ అన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాజారం గ్రామానికి చెందిన యువ రచయిత్రి గాయత్రి దేవరకొండ రచించిన ఓం నమో నమశివాయ పాటను ఆయన సోమాజిగూడలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర మానసిక ఒత్తిడితో సతమత మవుతున్న వారికి అద్భుతమైన పాటలు ఎంతో హాయినిస్తా యని అన్నారు.అత్యద్భుతంగా గాయత్రీ రచించిన పాటకు కార్తీక్ మరింత అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చారని అన్నారు. తొలిసారి దేవదేవుడైన మహాశివుడిపై రచించిన పాట యావత్ శివ భక్తులను అలరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో గాయత్రి అద్భుతంగా రాణించాలని ఆకాంక్షించారు. మహాశివుడి పై ఉన్న భక్తితో పాటను రచించినట్టు రచయిత్రి గాయత్రి తెలిపారు. పాటకు అనుగుణంగా దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలలో పాటను షూట్ చేసినట్టు ఆమె తెలిపారు.



ప్రొఫెసర్ సతీష్‌కు సత్కారం

నవతెలంగాణ-ఓయూ

ట్రిబుల్ ఐటీ బాసరలో సమస్యలపైన పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్న సమయంలో అప్పటి ప్రభుత్వానికి కూడా అంతుచిక్కని సమస్యగా మారిన సమయంలో ట్రిబుల్ ఐటీ బాసర డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి తనదైన శైలిలో యూనివర్సిటీలో ఉన్న సమస్యలన్నింటిని పూర్తిగా పరిష్కరించి యూనివర్సిటీ వ్యవస్థని, యూనివర్సిటీ విద్యార్థులందరినీ ఒక తాటి పైన నడిపించి తనదైన కృషి చేసిన ఓయూ ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్‌ను బుధవారం సత్కారించారు. తన పదవీ బాధ్యతలను విజయవంతంగా నెరవేర్చి తిరిగి డిపార్ట్మెంట్‌కు వచ్చిన సందర్భంగా గురువారం ఘనంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు వారిని సత్కరించి స్వాగతం పలికారు.

నూతన చట్టాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-బంజారా హిల్స్

జాతీయస్థాయి నూతన చట్టాల అవగాహన సదస్సుపై చర్చ గోష్టి నిర్వహించడం ఎంతో ఆవశ్యకత అని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ నరసింహారెడ్డి అన్నారు. బంజారాహిల్స్ తాజ్ దక్కన్ హెూటల్లో బుధవారం భారతీయ నూతన చట్టాలపై జరిగిన జాతీయ స్థాయి అవగాహన సదస్సుకు ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర సభ్యులు, ఇతర వక్తలు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ స్టాండింగ్ కౌన్సిల్ ఇన్ సుప్రీంకోర్టు న్యాయవాది రామచంద్ర రావు ,ప్రస్తుత న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

సీపీఎస్ అమలుకు ప్రొఫెసర్ల చలో వీసీ విజయవంతం



నవతెలంగాణ-ఓయూ

కాంట్రిబ్యూటరీ పెన్షన్ బాధితులైనటువంటి సుమారు 200 మంది ఓయూ ప్రొఫెసర్లు చలో వీసీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి వీసీ కార్యాలయం వరకు ప్ల కార్డ్స్‌తో ర్యాలీగా వెళ్లారు. దేశమంతటా ఓపిఎస్ కోసం ఉద్యమాలు జరుగుతుంటే విచిత్రంగా ఓయూలో సీపీఎస్‌కు ఉపాధ్యాయులు ఉద్యమాలు చేయాల్సి వస్తోందంటూ వాపోయారు. తెలంగాణలోని ఏ విశ్వవిద్యాలయంలో లేనటువంటి ఎల్‌ఐసీ లింక్ పెన్షన్ కేవలం ఓయూలో మాత్రమే అమలులో ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను అమలు జరగాలని గత పది సంవత్సరాలుగా అధ్యాపకులు అనేక విధాలుగా ప్రాతినిధ్యం చేసిన మెమోరాండాలు సమర్పించినా ఎలాంటి ఫలితం కనిపించినందువల్ల సీపీఎస్ వల్ల నష్టపోయే అధ్యాపకులు ఏకతాటిపైకి వచ్చి చలో వీసీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తమకు జరిగిన అన్యాయాల్ని గొంతెత్తి నినదిస్తూ ఎండలో మహిళా అధ్యాపకులు సైతం భారీగా తరలివచ్చారు. తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించలన్నారు. ర్యాలీ వీసీ కార్యాలయానికి చేరుకోగానే అక్కడ మరొకసారి అధ్యాపకులు అందరూ సమావేశమై వీసీ వచ్చి మాట్లాడవలసిందిగా కోరడంతో వీసీ వారందరినీ సెనేట్ హాల్లోకి ఆహ్వానించారు. తమకు ఎలాంటి రాజకీయాలతో కానీ భావజాలతో కానీ సంబంధం లేదని కేవలం తమ భవిష్యత్తుపై భరోసా కోసంమాత్రమే తాము ఈ ప్రత్యక్ష కార్యచరణకు దిగవలసి వచ్చిందని అధ్యాపకులు ఈ సందర్భంగా వీసీకి వివరించారు. అధ్యాపకుల బాధను అర్థం చేసుకున్న వీసీ ఇంతకాలం వారు చేసిన ప్రయత్నాలను అధ్యాపకులకు వివరించే ప్రయత్నం చేశారు. సిపిఎస్ అమలుకై కావలసినటువంటి 48 కోట్ల రూపాయలని ఓయూ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వీసీ ఈ సందర్భంగా అధ్యాపకులకు తెలియజేశారు. అయితే ప్రభుత్వం నుండి మరికొన్ని క్లియరెన్స్ తీసుకోవాల్సింది ఉంది కాబట్టి ఈ అంశంపై ఒక కార్యాచరణను రూపొందించి దీన్ని అందరము కలిసి సాధించుకుందాం అని అధ్యాపకులకు వీసీ సూచించారు.

నేడు విద్యాశాఖ సెక్రటరీతో భేటీ

ఎడ్యుకేషన్ సెక్రటరీ ఫైనాన్స్ సెక్రటరీలను కూడా కలిసి ఒక వినతి పత్రం ఇచ్చి వెంటనే సీపీఎస్ ఫైల్ ని ఆఖైన్సు నుంచి తొలగించి సీపీఎస్ అమలుకు సానుకూలమైన ఉత్తర్వులను వెంటనే ఇవ్వాల్సిందిగా కోరనున్నట్టు ఓయూ ప్రొఫెసర్లు తెలిపారు. సీపీఎస్‌కు అవసరమైన రూ 48 కోట్లను విశ్వవిద్యాలయం తరఫున అందిస్తామని తెలిపిన వీసీకి సీపీఎస్ అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈపీఎస్‌ను అమలు చేయించాల్సిన బాధ్యత అధికారులదే అని దానికి అవసరమైన సహాయ సహకారాన్ని అందిస్తూ క్షేత్రస్థాయిలో ఉద్యమాల్ని కొనసాగిస్తామని సీపీఎస్ అధ్యాపకులు తీర్మానం చేశారు.

కమర్షియల్ బోరు బావులకే అదనపు చార్జీలు..!

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అమలు చేసేందుకు రక్షణ శాఖ రూపొందించిన బోర్వెల్స్ నియంత్రణ నిర్వహణపై బోర్డు సవరణ చేయనున్నట్టు సమాచారం. ఇండ్లల్లో బోర్లకు మీటర్లు బిగించవద్దని దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కూడా బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేసిన సంగతి తెలిసిందే. అలాగే బోర్ వెల్స్ నియంత్రణ కోసం విధానాల డ్రాఫ్ట్‌కు సంబంధించి 56 అభ్యంతరాలు కూడా రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జరిగిన బోర్డు వెరీడ్ సమావేశంలో నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ కూడా ప్రస్తావించి కమర్షియల్ బోర్లకు కమర్షియల్ కాంప్లెక్స్‌లకు మాత్రమే మీటర్లు బిగించి అదనపు చార్జీలు వసూలు చేస్తే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. దీంతో కమర్షియల్ బోర్లకే మీటర్లు బిగించి అదనపు చార్జీలు వసూలు చేయాలని తీర్మానించారు.

నేడు సీఎం ఇంటికి గురుకుల అభ్యర్థులు

నవతెలంగాణ-ఓయూ

గురుకుల నియామకాల్లో రీలింక్విష్మెంట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతూ 9210 ఉద్యోగాలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసేందుకు 9210 మంది గురుకుల అభ్యర్థులు గురువారం సీఎం ఇంటికి వెళుతున్నట్టు కంభంపాటి సత్యనారాయణ ప్రజాపతి ఒక ప్రకటన లో చెప్పారు. విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సీఎం ఇంటికి తరలి రావలని కోరారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి.. ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలని.. చేసే వరకు వదిలి పెట్టమని.. బీఆర్ఎస్ తరఫున పోరాడుతాం అని అన్నారు. కార్పొరేటర్లు, శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబిత అనిల్ కిషోర్ మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-అల్వాల్



ప్రో.అర్జున్ రావుకు సన్మానం

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవలే నియామకం అయిన హిస్టరీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుర్గం భాస్కర్, అంసా ఓయూ అధ్యక్షులు నామ సైదులు,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిక్కుడు వెంకట్, అంసా రాష్ట్ర నాయకులు రాహుల్, విద్యార్థి నాయకులు వెంకన్న,రాకేష్, వినోద్,మల్లేష్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రస రమ్యంగా శేషులత పంచరత్న కీర్తనల గానం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ మహిళా సాంస్కృతిక సంస్థ రాగ రాగిణి నిర్వహణలో శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ శాస్త్రీయ సంగీత గాయకురాలు శేష లత చే త్యాగరాజ కీర్తనలు గాన గోష్ఠి శ్రావ్యంగా జరిగింది. త్యాగయ్య కీర్తనలు శేష లత రస రమ్యంగా గానం చేశారు.శశి భూషణ్ రావు వాయులీనం పై తారక్ రామ్ మృదంగం పై వాయిద్య సహకారం అందించారు అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దూర్ దర్శన్ కేంద్రం విశ్రాంత సంచాలకుడు డాక్టర్ మధుసూదన రావు పాల్గొని మాట్లాడారు. ఆకాశ వాణి శాస్త్రీయ సంగీతం వ్యాప్తికి విశేష కృషి చేసిం దన్నారు. శేష లత ఆకాశ వాణిలో గాయనిగా తెలుగు విశ్వవిద్యాలయం లో సంగీత శాఖ అధ్యపకులు గా విశేషం గా సంగీత కృషి చేశారన్నారు. సినీ గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శేష లత ఎందరికో శాస్త్రీయ సంగీతం శిక్షణ ఇస్తున్నారన్నారు. సంస్థ అధ్యక్షులు రమణ కుమారి స్వాగతం పలికగా కార్యదర్శి సుబ్బ లక్ష్మి వందన సమర్పణ చేశారు

ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఇరిగేషన్, ఫుడ్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మహిళా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఇస్రాత్ నిస్సా, మల్కాజిరి సర్కిల్ పరిధిలోని 137 వినాయక్ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మోమిన్ భాషతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరసింహగౌడ్, ఆశ, కీర్తి గణేష్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా ముందుకు సాగాలి



నవతెలంగాణ-ఘట్‌కేసర్

జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా చక్కని ప్రణాళికతో ముందుకు సాగాలని ఎల్‌టీఐ మైండ్ ట్రీ అసోసియేట్ డైరెక్టర్ త్రివేణి బొంతు అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న అనురాగ్ యూనివర్సిటీలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి త్రివేణి బొంతు హాజరై "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్ గురించి మాట్లాడారు. జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా చక్కని ప్రణాళికతో లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమానికి అనురాగ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల, సీఈవో ఎస్. నీలిమ, వివిధ డిపార్ట్‌మెంట్ల డీన్స్, అనురాగ్ యూనివర్సిటీ మహిళా సంక్షేమ కమిటీ కన్వీనర్ డాక్టర్ డి.శిరీష, కో కన్వీనర్ డాక్టర్ పి. సరిత, స్వప్న గౌడ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డాగా పీర్జాదిగూడ కార్పొరేషన్

- నియంత్రణలో చేతులెత్తేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- కార్పొరేషన్ ఆదాయానికి గండీ పడుతున్నా పట్టింపు లేదా ?



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడు తున్నా టౌన్ ప్లానింగ్ అధికారుల పట్టించు కోవడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి.



టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

కార్పొరేషన్ పరిధిలో కొన్ని డివిజన్లలో అనుమతులు లేకుండా ఇష్టానుసారం చేపడుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీనిని ఆసరగా చేసుకుంటున్న అక్రమార్కులు అక్రమ నిర్మాణాల్లో నిమగ్నమైయ్యారు. కార్పొరేషన్ పరిధిలో నిత్యం కమిషనర్లు మారడం, నగర ప్రణాళిక విభాగంలో సరైన సిబ్బంది లేకపోవడం, టౌన్ ప్లానింగ్ అధికారి స్థిరంగా లేకపోవడంతో కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.

ఆదాయాని గండీ పడుతున్నా చర్యలు శూన్యం

కార్పొరేషన్‌కు ఆదాయంలో అధిక భాగం నిర్మాణపు అనుమతులు ద్వారానే వస్తుంది. అలా వచ్చిన ఆదాయంతోనే కార్పొరేషన్ పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతారు. కానీ పీర్జాదిగూడలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుండడంతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయానికి భారీగా గండీ పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

నోటీసులు జారీ చేస్తున్నాం



కార్పొరేషన్ పరిధిలో చేపట్టే నిర్మాణాలకు పురపాలక చట్టం ప్రకారం టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు పొందాలని కార్పొరేషన్ ప్రజలను చైతన్యం చేశాం. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేశాం. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

-త్రిలేశ్వర్ రావు, కమిషనర్, పీర్జాదిగూడ కార్పొరేషన్

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో ఉన్న అనుమతి లేని నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలి. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాల కారణంగా పీర్జాదిగూడ కార్పొరేషన్‌కు భారీగా నష్టం వాటిల్లుతుంది. కార్పొరేషన్‌కు ఆదాయం పెంచేలా నిర్మాణపు అనుమతులు ఇవ్వాలి.

-ఎన్.సృజన, సీపీఐ (ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

వంశరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



- ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులకు వంశరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలల్యే మాట్లాడుతూ..వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంశరాజ్ మల్లేష్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వంశరాజ్ మల్లేష్ మాట్లాడుతూ.. అన్నదానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదన్నారు. భక్తులకు ప్రతి ఏడాది ఉచితంగా అన్నదానం చేస్తున్నామని పేర్కొన్నారు.

కీసరగుట్టలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-కీసర

తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రోచ్ఛరణల తో బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉదయం విఘ్నేశ్వర పూజతో వేదపండితులు బ్రహ్మోత్సవాలను అంకురార్పణ చేశారు. పుణ్యాహవచనం, బుత్విక్ వరణం, యాగశాలా ప్రవేశం, ఆఖండ జ్యోతి ప్రతిష్టాపనం, అగ్ని ప్రతిష్టాపన, భేరిపూజ, ధ్వజారోహణ, మంత్రపుష్పం, పరాకస్తనం పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్స వాల లో భాగంగా చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలకు ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగంశర్మ, ఈవో నరేందర్‌లు వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కుటుంబ సభ్యులు తటాకం నారాయణ వర్మ, తటాకం వెంకటేష్ శర్మ, తటాకం రమేష్ శర్మ తటాకం ఉమాపతి వర్మ తటాకం శ్రీనివాస్ శర్మ ,ఆలయా ధర్మ కర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

కళ తప్పిన జాతర..

కీసరగుట్ట జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా అధికారులు ప్రతి ఏడాది క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం ఆనావాయితీగా ఉండేది. ఆ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనేవారు. జాతరకు వచ్చిన భక్తులు విద్యార్థుల ఆటలను ఆస్వాదిస్తుండేవారు. కానీ ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు ఉండటంతో క్రీడా పోటీలు నిర్వాహించలేక పోయామని అధికారులు వెల్లడించారు.

జాతరలో చెత్త సేకరణకు డ్రమ్ములు అందజేత



నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త మణ్యం సుబ్రహ్మణ్యం జాతరలో చెత్త సేకరణ కోసం 75 డ్రమ్ములు, పారిశుధ్య కార్మికులకు భోజనం కోసం 21 క్వింటాలు బియ్యం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో సాంభిరెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల కు ప్రముఖ పారిశ్రామిక వేత్త మణ్యం సుబ్రహ్మణ్యం విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మణ్యం సుబ్రహ్మణ్యంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామ, ఎంపీవో వినూత్న, పంచాయతీ కార్యదర్శి గంగన్న, కందాడి హనుమంత్ రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజా, శ్రీనాథ్ రెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లోని సమస్యలను తర్వగా పరిష్కరిస్తాం



- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్‌లోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మురుగు నీరు, డ్రయినేజీ సమస్య ఉన్నా హర్షిత ఎన్‌క్లేవ్, ప్రొఫెసర్ జయశంకర్ కాలనీల్లో పర్యటించారు. ఫైరింగ్ రేంజ్ దగ్గరలోని ఫెన్సింగ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవచారి, కాలనీవాసులు సదానంద్, వెంకటేష్, వెంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్దాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్

రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసి ముందుకెళ్దామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రామంతాపూర్‌లోని గోఖలేనగర్, బృందావన్ గార్డెన్ నుంచి శారదనగర్ మెయిన్ రోడ్డు వరకు సివరేజ్ లైన్‌ను డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలనీలో ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న, నాగేశ్వర్ రావు, బీజేపీ నాయకులు కాపర్తి కృష్ణమోహన్, నిరంజన్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, ముస్తాక్, దయాకర్ రెడ్డి, బోసాని పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆందోళన



నవతెలంగాణ-ఉప్పల్

ఇచ్చిన మాటలు మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం నైజం అని, ఎల్ఆర్ఎ స్‌పై రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి ప్రజలను మోసం చేస్తున్నదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుతో బుధవారం చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.20 వేల కోట్లు దండుకునేందుకు 25 లక్షల కుటుంబాలపై అధిక భారం మోపుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, గంధం జ్యోత్స్న, నాగేశ్వర్ రావు తదితరులున్నారు.

రైతు నేస్తంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సెక్రటేరియట్ నుంచి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ సొసైటీ చైర్మెన్ రామిడి మధుకర్ రెడ్డి, ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, నాయకులు ఎంసీపల్లి మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్, విష్ణు గౌడ్, యదగిరి, బాల్ నర్సింహ, వెంకటేశ్, నర్సింహులు, రవిందర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింహులు, నవీన్‌చారి తదితరులున్నారు.

నాణ్యతతో కూడిన టిఫిన్స్ అందించాలి: మంత్రి పొన్నం

నాణ్యతతో కూడిన టిఫిన్స్ అందజేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలో తాజా ఆల్ డే రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమానులు వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డిలు మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, తూంకుంట మున్సిపాలిటీ చైర్మెన్ కారంగుల రాజేశ్వరరావు, కౌన్సిలర్లు పూజ భరత్ సింగ్, ఎద్దు లక్ష్మి నాగేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ రాంచందర్ యాదవ్ తదితరులున్నారు.

దోబీ ఘాట్ స్థలాన్ని తిరిగి రజకులకే అప్పజెప్పాలి



- డీసీ రాజుకు అఖిలపక్ష నాయకుల వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్‌లో ఉన్న దోబీఘాట్ స్థలంలో పార్కును ఏర్పాటు చేయడంతో రజకులకు దోబీఘాట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దోబీఘాట్ స్థలాన్ని తిరిగి రజకులకు అప్పగించాలని అఖిలపక్ష నాయకులు కోరారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రజకుల కోసం నాటి ప్రభుత్వం 1985లో జ్యోతి నగర్‌లో దోబీఘాట్ నిర్మించి ఇచ్చిందని తెలిపారు. కొన్ని ఏండ్ల తర్వాత శిథిలావస్థకు చేరడంతో దానిని నూతనంగా నిర్మిస్తామని మాజీ కార్పొరేటర్ వాగ్దానం చేశారన్నారు. అనంతరం దాని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పార్కుగా ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఆ కాలనీవాసులు గేటుకు తాళం బిగించారని తెలిపారు. రజకులను రానివ్వకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని చెప్పారు. దీనిపై తగు చర్యలు తీసుకుని రజకుల స్థలాన్ని వారికే అప్పగించాలని అధికారులను కోరినట్టు తెలిపారు. విచారణ జరిపి ఆ స్థలాన్ని రజకులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యదర్శి కాసర్ల నాగరాజు, సీపీఐ నాయకులు రొయ్యల కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్, టి. వెంకటేష్ యాదవ్, డీకే శ్రీను, టీడీపీ నాయకులు వగ్గు చంద్రశేఖరరావు, కరణం గోపి, బీజేపీ నాయకులు ప్రకాష్, బీఎస్పీ నాయకులు గౌతమ్ రాజ్, జి.రమేష్, బీసీ సంఘం నాయకులు కామల్ల ఐలన్న, బత్తిని నరసింహ గౌడ్, అప్పల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు పి.ప్రవీణ్ కుమార్, పి.సత్యనారాయణ, ఆర్. యాదగిరి, కిరణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ వాగులో యథేచ్ఛగా పరిశ్రమల వ్యర్థాలు

- పట్టింపులేని మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ జయదర్శిని వెంచర్ నుంచి ప్రవహిస్తున్న మేడ్చల్ వాగులో గుర్తు తెలియని అక్రమార్కులు పరిశ్రమల వ్యర్థ రసాయన జలాలను రాత్రి సమయాల్లో ట్యాంకర్ల ద్వారా వదులుతున్నారు. దీంతో వాగులోని నీరు పూర్తిగా కలుషితమై తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నీటిని పశువులు, ఇతర జంతువులు తాగితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని రైతులు, ప్రజలు వాపోతున్నారు. కొన్ని నెలల నుంచి అక్రమార్కులు రాత్రి 12 దాటిన తర్వాత ట్యాంకర్ల ద్వారా రసాయన పారిశ్రామిక వ్యర్థ జలాలను వాగులో వదులుతున్నట్లుగా స్థానిక రైతులు తెలిపారు. రసాయన వ్యర్థ పదార్థాలు వాగులోని నీటిపై తేలుతూ తీవ్ర దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రసాయనిక వ్యర్థ జలాలతో నీటిలోని చేపలు చనిపోతున్నట్లు పలువురు మత్స్యకారులు వాపోతున్నారు. వ్యర్థ జలాల ద్వారా వాగుకు సమీపంలో ఉన్న భూగర్భ జలాలు కలుషితమై తమ పంటలు దెబ్బతింటున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, భాషవోని కొండల్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, నరసింహ యాదవ్, మెట్టు వెంకన్న, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మల్లన్న దీవెనలతో జవహర్ నగర్‌ను అభివృద్ధి చేస్తా : వజ్రేష్ యాదవ్



మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మల్లనకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మల్లన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరారు. జవహర్ నగర్ ను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సదానంద్, రాజు యాదవ్, దయాకర్‌చారి, బొబ్బిలి మంజుల, యాదవ సంఘం సభ్యులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట జాతరకు 300 ఆర్టీసీ బస్సులు



- ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 బస్సులను నడుపుతునట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కీసరగుట్టలో ఆర్టీసీ జాతర క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నగరంలోని సికింద్రాబాద్, అమ్మగూడ, వెంకటాపూర్ ఉప్పల్, ఘట్కేసర్ నుంచి భక్తుల సౌకర్యార్థం కీసరగుట్టకు బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖాన్, డిప్యూటీ ఆర్ఎంవో శ్రీనివాస్, డిప్యూటీ ఆర్ఎంవో సికింద్రాబాద్ భీమ్‌రెడ్డి, డిపో మేనేజర్లు శ్రీనివాస్, కవిత, రామ్మోహన్, భవభూతి తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి రఘునాథస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద కాంట్రాక్టు పద్ధతిలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిన 20 స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. జిల్లా దరఖాస్తులను జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in/ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుని నింపి అవసరమైన కాపీలను జత చేసి రూ.200 (మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారికి పైరుపై) డీడీ తీసి డీఎంఅండ్‌హెచ్‌ఓ, ఎఫ్1, ఐడీఓసీ, అంతాయిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలిపారు.



జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎల్.తాజ్ మోహన్‌రెడ్డి బుధవారం తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విసయాలపై చర్చించారు.

-నవతెలంగాణ - జవహర్‌నగర్

పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

- టీఎస్ఐఐసీ వైస్ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి పారిశ్రామిక ఉత్పత్తులు ఎగుమతులు చేసేదిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టీఎస్ఐఐసీ వైస్ చైర్మెన్, ఎండీ ఈ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి పారిశ్రామికవాడలో ఐలా ఆధ్వర్యంలో అత్యాధునిక హంగులతో రూ.4కోట్లతో నిర్మించిన ప్రొఫెసర్ జయశంకర్ పబ్లిక్ పార్కును టీఎస్ఐఐసీ సీఈవో మధుసుదన్, చీఫ్ ఇంజనీర్ శ్యాంసుదర్, చర్లపల్లి ఐలా అధ్యక్షుడు జెక్క రోషిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చర్లపల్లి ఐలా రాష్ట్రంలోని ఇరత పారిశ్రామికవాడలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జీహెచ్ఎంసీ పార్కులకు ధీటుగా అన్ని హంగులతో అభివృద్ధి చేసిన ఐలా కమిటీ సభ్యులను అభినందించారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన జయశంకర్ పేరును పార్కుకు పెట్టండం సంతోషంగా ఉందన్నారు. చర్లపల్లి ఐలాను ఎఫ్‌టీసీసీ నేషనల్ అవార్డులకు నామినేట్ చేసి జాతీయ స్థాయిలో అవార్డు సాధిస్తామని ఆశాభావం చేశారు. పారిశ్రామికవాడలో డస్టుబిన్ ఫ్రి, ప్రతి యూనిట్‌కు వెళ్లి చెత్త సేకరించడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా పూల మొక్కల పెంపకం, ఈఎస్ఐ ఆస్పత్రి, సీసీ కెమెరాల ఏర్పాటు, కాలుష్యరహిత పారిశ్రామికవాడగా గుర్తింపు పొంది ఇతర పారి శ్రామిక వాడలకు రోల్‌మోడల్‌గా చర్లపల్లి నిలుస్తందన్నారు. చిన్నతరహ పారిశ్రామికవాడలను అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ సమావేశంలో ప్రతిపాదించిన అంశాలను సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. అనంతరం చర్లపల్లి ఐలా అధ్యక్షుడు రోషిరెడ్డి, టిఫ్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి పలువురు పారిశ్రామికవేత్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ మాధవి, టీఎస్ఐఐసీ అధికారులు వినోద్ కుమార్, జ్యోతి, ఐలా కమిషనర్ తుల్సానాయక్, సీఐఏ అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, మాజీ చైర్మెన్ మనోహర్ రాజు, ఐలా కార్యదర్శి అంబటి వేంకటేశ్వర్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు, పీఎస్ఎన్ ప్రసాద్, వెంకట్రాంరెడ్డి, హనుమాన్ ప్రసాద్ కమిటీ సభ్యులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

సూరారం సీఐగా వెంకటేశం బాధ్యతలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం సీఐగా ఏ.వెంకటేశం బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వెంకటేశ్వర్ రావు వేరే ప్రాంతానికి బదిలీ కావడంతో ఆస్థానంలో ఏ.వెంకటేశంను నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు జై నారాయణ సింగ్, సిహెచ్ వెంకటేశం, జి.మల్లేశం, నరసింహ సంజయ్ రెడ్డి సిబ్బంది పూల గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుచేస్తామని ప్రజలను తప్పుదోవ పట్టించి, అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేస్తూ, ఎల్ఆర్ఎస్‌కి డబ్బులు వసూలు చేస్తామని ప్రకటించడాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు నిరసన కార్యక్రమంలో మూసా పెట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తు, వెంటనే ఎల్ఆర్ఎస్ ఫీజును రద్దు చేసి ఉచితంగా అమలు చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

యువకులు స్వయం ఉపాధితో ఎదగాలి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132-జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో నల్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య మిల్క్ పార్లర్‌ను బుధవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఉద్యోగ అన్వేషణకై కాకుండా స్వయం ఉపాధి వైపుగా అడుగులు వేసి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శనిగల ధనరాజ్ యాదవ్, నల్ల లింగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్, వేణుగోపాల్, నల్ల ప్రసాద్ గౌడ్, పురుషోత్తం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకల హాజరు కావాలని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ఆహ్వానం..

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కేతమ్మ, దేవాలయంలో ఈనెల 8న శుక్రవారం మహాశివరాత్రి పర్వ దినోత్సవం సందర్భంగా కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ జెకె.శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు,శంభీపూర్ రాజులకు ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. శనివారం మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పి.సమ్మయ్య యాదవ్, గండి రాజు యాదవ్, సత్యనారాయణ యాదవ్, రేణుక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రూ.6 కోట్లతో సర్కార్ బడికి కళ



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి విజ్ఞప్తి, ప్రోత్సాహం మేరకు 'గ్లాండ్ ఫార్మా కంపెనీ' సూరారం కాలనీలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆరు కోట్లతో కొత్త భవనాలను నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం సురేష్ రెడ్డి నూతన పాఠశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులతో కార్పొరేట్ భవనాలకు ధీటుగా పాఠశాల భవనాలను నిర్మించేలా కృషి చేసిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డికి, ధాత గ్లాండ్ ఫార్మా కంపెనీ యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. ఆయన కార్పొరేటర్‌గా ఉన్న లేకున్నా మీకు అండగా ఉంటాను అని అన్నారు. ఎల్లపుడు పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులందరు మంచి ర్యాంక్‌లతో పాఠశాలకు, తల్లిదండ్రులకు, డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తమ పాఠశాలను అభివృద్ధి చేయాలని ప్రధానాచార్యులు, ఉపాధ్యాయుల బృందం.. పాఠశాల యొక్క స్థితిగతులను తమ దృష్టికి తీసుకువచ్చారు. భవనాలను నిర్మించే దాకా పట్టువడకుండా తమ సొంత పని లాగా సహకారం అందించిన ఉపాధ్యాయుల బృందానికి సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన యొక్క పదవి కాలంలో ఈ పాఠశాల గదుల నిర్మాణం పూర్తి అయినందుకు తనకు గర్వాంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్ వర్తింపజేయాలి

- కొందరికే 'జీరో' బిల్లులు ..
- చాలామందికి పాత పద్ధతిలోనే బిల్లులు
- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి
- డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారందరికీ మార్చి నెల నుంచి జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించినా విషయం అందరికి తెలిసిందే... చాలామందికి పాత పద్ధతిలోనే బిల్లు వచ్చాయని...ఐదు రోజుల నుంచి సుభాష్ నగర్ డివిజన్‌లోని పలు కాలనీలలో విద్యుత్ సిబ్బంది కరెంట్ బిల్లులు ఇస్తున్నారని... వీరిలో కొందరికి మాత్రమే జీరో బిల్లులు వస్తున్నాయన్నారు. డివిజన్ ప్రజలు ఈ విషయాన్ని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా... సురేష్ రెడ్డి వెంటనే స్పందిస్తూ, సుభాష్ నగర్ డివిజన్‌లో సబ్సిడీ కరెంట్ బిల్లులు అర్హులందరికీ వర్తింపజేయాలని తెలిపారు. కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌కి స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి, డివిజన్ వార్డు కార్యాలయంలో గురువారం నుంచి విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని అర్హులైన వారు రేషన్ కార్డ్, ఆధార్ నంబర్ ఇచ్చి ఎన్ రోల్ చేసుకోవాలని తెలిపారని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తెలిపారు. 200 యూనిట్ల కరెంట్ బిల్ వచ్చిన అర్హులందరికీ కరెంట్ బిల్ మాఫీ చేయాలని కోరారు. సురేష్ రెడ్డి వెంట డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ఆర్‌జీకే అధ్యక్షులు శివ గౌడ్, విజయ్, నారాయణ, డివిజన్ ప్రజలు తదితరులు ఉన్నారు.

'సృజనాత్మకతను వెలికి తీస్తే అద్భుతాలు సృష్టిస్తారు'



- చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో విజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల సందడి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చిన్ననాటి నుంచే విద్యార్థులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తారని జగద్గిరిగుట్ట డివిజన్, శ్రీనివాస్ నగర్ బస్తీ దవాఖాన వైద్యాధికారిణి డాక్టర్.శివరాత్రి శృతివిద్య విద్యార్థులకు సూచించారు. డివిజన్ పరిధి మగ్దూం నగర్,భగత్ సింగ్ మార్గ్‌లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం నాడు ఏర్పాటుచేసిన (వైజ్ఞానిక ప్రదర్శన 2024)ను ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు, శాస్త్ర,సాంకేతిక రంగాలలో నైపుణ్యం కనబరిచి దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రాజెక్టు నమూనాలను తిలకించారు. ప్రదర్శన లో ఏర్పాటుచేసిన ఆకృతులు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులు ఎంతగానో ఆకర్షించాయి. (చంద్రయాన్, డయాలసిస్, రైన్ వాటర్ హార్వెస్టింగ్)తదితర నమూనా ఆకృతులు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించి తల్లిదండ్రులతోపాటు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని ఆశీర్వదించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు శివరాత్రి మంగాదేవి, శివరాత్రి నిఖిల్, శివరాత్రి సాయి తేజ, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఇన్‌చార్జి గీత ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడా మైదానం ప్రారంభించిన రవీందర్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థులు చదువుతో పాటుగా శారీరకంగా, మానసికంగా, అభివృద్ధి చెందితేనే ఉత్తమ విద్యార్థులుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడతారని ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ సురభి రవీందర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం వారు 1000 గజాల స్థలంలో మైదానాన్ని ఆధునీకరించి విశాలమైన క్రీడా మైదానం విద్యార్థుల కోసం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ మైదానంలో ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో కోర్టును ఎంతో అందంగా రూపొందించరన్నారు. విద్యార్థికి చదువు ఆయుధమైతే, దానికి ఆటలు శారీర దృఢత్వాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ క్రీడా మైదానాన్ని ప్రారంభించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ఎస్ఎస్‌డి గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ సురభి రవీందర్ రావు, సతీమణి దుర్గావాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ సురభి తేజస్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కీసరగుట్టకు ఆర్టీసీ అదనపు ఏర్పాట్లు

- నేటి నుంచి 10 వరకు ప్రత్యేక బస్సులు
- మొత్తం 300 బస్సులు కేటాయింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరం నుంచి కీసరగుట్ట జాతరకు వెళ్లే ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. రేపటి నుంచి కీసరగుట్ట జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపనుంది. దాదాపు 300 బస్సులను కేటాయించింది. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని భక్తులు కీసరగుట్ట జాతరకు అత్యధికంగా తరలివెళ్లే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆర్టీసీ అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

మహా శివరాత్రికి తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉంది. హైదరాబాద్ నగరంలో మరింత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా చాలా మంది భక్తులు ఉపవాస దీక్షలు చేపడతారు. మరికొందరు పండుగ సందర్భంగా కీసరగుట్టను సందర్శించి ప్రత్యేక పూజలు చేయడం వల్ల మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అందుకే ఆ రోజు కీసరగుట్టకు చేరుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడే రాత్రిపూట నిద్రించి మరుసటి రోజు తిరుగు ప్రయాణమవుతారు. అయితే కీసరగుట్ట జాతర ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆరు రోజుల పాటు వైభవంగా జరుగనుంది. ఇందుకోసం ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే ఏడుపాయల, బీరంగుట్ట జాతరకు సైతం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడపనుంది. కాగా కోఠి, రేతిఫైల్ బస్టాండుల్లో సమాచారం కేంద్రాలు ఏర్పాటు చేయగా.. భక్తుల సౌకర్యార్థం కీసరగుట్టలో సహాయ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేశారు.

గత సంవత్సరం సుమారు 3.5లక్షల నుంచి 4లక్షల మంది వరకు ఈ జాతరకు భక్తులు హాజరు కాగా.. ఈఏడాది అంతకు మించి భక్తులు రావొచ్చని అంచనాల మధ్య ఆర్టీసీ అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్ పరిధిలోని ప్రతీ ప్రాంతం నుంచి ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. గతేడాది జాతరకు అన్ని రూట్లో కలిపి 249 బస్సులను నడపగా.. ఈసారి మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో మరో 20శాతం బస్సులు పెంచి 300 బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేసింది. ప్రతీ ప్రాంతం నుంచి 20వేల నుంచి 25వేల మంది భక్తులను బస్సుల ద్వారా జాతరకు చేర్చే బాధ్యతను ఆర్టీసీ తీసుకుంది. ఇందుకోసం నగరంలోని ప్రధాన కేంద్రాల నుంచి ఆర్టీసీ బస్సులను నడుపనుంది. రెజిమెంటల్ బజార్, తార్నాక, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డు,అఫ్జల్‌గంజ్, అమ్ముగూడ, వెంకటాపురం, ఉప్పల్, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల నుంచి బస్సులు ప్రారంభమవుతాయి. ఇందుకు క్యాంపు ఇన్‌చార్జిలుగా డిపో మేనేజర్లను కేటాయించింది.

క్యాంపు ఇన్‌చార్జీలుగా డీఎంలు	
కూషాయిగూడ డీఎం	9959226145
రాణిగంజ్ డీఎం	9959226147
కంటోన్మెంట్ డీఎం	9959226143
హకీంపేట డీఎం	9959226144
హకీంపేట డీఎం	9959226144
చెంగిచెర్ల డీఎం	7893088433

రోజుకు బస్సుల సంఖ్య

బయలుదేరు స్థలం	వరకు	బస్సుల సంఖ్య
రెజిమెంటల్ బజార్	కీసరగుట్ట	65
ఈసీఎల్ ఎక్స్ రోడ్డు	కీసరగుట్ట	125
అమ్ముగూడ, వెంకటపురం	కీసరగుట్ట	75
ఉప్పల్, ఘటకేసర్	కీసరగుట్ట	45

కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోరా..!

- కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అనుచరులకు చెందిన అక్రమ నిర్మాణాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నా, కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకు జంకుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇటీవల బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే... దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ షోకాస్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చినా కార్పొరేటర్ సమాధానం ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. దీంతో సంబంధిత డిమాలిషన్ నోడల్ అధికారి రమేష్ ఉత్తర్వులు అందడం అందజేశారని తెలిపారు. అప్పటి నుంచి నోడల్ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు పరోక్షంగా కార్పొరేటర్‌కు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలుస్తోందన్నారు. గతంలో అనేకసార్లు జోనల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు లిఖిత పూర్వకంగా కలిసి నేరుగా ఫిర్యాదు చేసినా, ఆర్డర్స్ ఇచ్చిన అధికారులు అమలు పరచడం లేదన్నారు. కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని యుగంధర్ రెడ్డి తెలిపారు.



132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, జీడిమెట్ల గ్రామంలో, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో, ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్న 53వ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు (జాతర) ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్‌ను విచ్చేయమని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

యోగా అవశ్యకతపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిత్య జీవితంలో యోగా అవశ్యకతపై ఎంఎల్ఆర్ఐటీ కాలేజీలో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్య స్వామి ఆదిత్యదేవ్ పతాంజలి యోగా పీట్ హరిద్వార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యావంతులు కావడంతోపాటు ఆరోగ్యవంతులుగా కావడం అంత కంటే ముఖ్యం అన్నారు. మన జీవితాన్ని రోగ రహితంగా, శక్తివంతంగా చేసుకుంటేనే మన జీవితంలో ఏ పనైనా చేయగలం అన్నారు. ఉదయం 6 గంటలలోపు లేవాలనీ, ఉదయం లేవడం, యోగా చేయడంతో మన దినచర్య మొదలు పెట్టాలన్నారు. ఉన్నతమైన వ్యక్తులందరూ ఉదయం లేవడం యోగా సాధన చేయడంతోనే తమ దిన చర్య మొదలు పెడుతారని చెప్పారు. యోగా వల్ల అత్యధిక లాభాలు కలుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య వంతులు, శక్తివంతులుగా కావడానికి ఏం చేయాలో ప్రదర్శించి చూపించారు. యోగాసనాలు, దండ, బైఠక్ లు, సూర్య నమస్కారాలు చేశారు. పతాంజలి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నందనం కపాకర్ మాట్లాడుతూ అన్నీ ఉన్నా ఆరోగ్యం లేకపోతే జీవితం నిండు సున్న అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే దేన్నైనా సాధించగలం, అనుభవించగలం అనీ, అది యోగా ద్వారానే పొందగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ విద్యా సంస్థల అధినేత లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ రాధికా దేవి, ఇంటర్నేషనల్ యోగా టీచర్ వీరేందర్‌సింగ్, యువ భారత్ సహ రాజ్య ప్రభారి అశోక్, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం : స్వామి ఆదిత్య దేవ్

- రవీంద్రభారతిలో సెయింట్ మార్టిన్ కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహా భాగ్యం కార్యక్రమం

నవతెలంగాణ-దుండిగల్

ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని యూత్ ఐకాన్ వ్యాకరణాచార్య స్వామి ఆదిత్య దేవ్ తెలిపారు. బుధవారం సెయింట్ మార్టిన్ కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్యం ఈజ్ వెల్త్ అనే పేరుతో రవీంద్ర భారతి ఠాగూర్ ఆడిటోరియంలోలైవ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వామి ఆదిత్య దేవ్ విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా ద్వారా ధ్యానం పెంపొందించుకోవచ్చునని తెలిపారు. తనను తాను ఏకాగ్రతతో ఉంచుకోవచ్చని యోగాసనాల ప్రదర్శన ద్వారా విద్యార్థులతో ఆయన కొన్ని సూచనలు చేశారు. శారీరక వ్యాయామాల ద్వారా ఆరోగ్యకరమైన జీవితాలను కొనసాగించవచ్చని, ప్రతిరోజు యోగా ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రతను, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా యువత ఉదయాన్నే లేవడం లేసిన వెంటనే వ్యాయామం చేయడం వల్ల ఆ రోజంతా ఉల్లాసంగా ఉండవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా యోగాలో పాల్గొన్న విద్యార్థులను యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కొన్నియోగా ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి.చంద్రశేఖర్ యాదవ్ ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి. సంతోష్ కుమార్ విద్యార్థులు తదితరులు విద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



క్రమబద్ధీకరణ పేరుతో ప్రజలను దోచుకోవడమేనా ప్రజా పాలన..?



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ చౌరస్తాలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఇండ్ల క్రమబద్ధీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ఎండగడుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తా మన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది. అప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన ఇప్పటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు తెరవడం లేదు అని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలి. అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలి. ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది పైన కనీసం లక్ష రూపాయల భారం పడనున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉచితంగా భూ క్రమబద్ధీకరణ చేయాలని నాడు అరిచి గీపెట్టిన కాంగ్రెస్ నాయకులు, నేడు అధికారంలోకి రాగానే మార్చి 31 తేదీ లోపు రుసుమును చెల్లించి భూ క్రమబద్ధీకరణ చేసుకోవా లని ఫోన్ ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. 100 రోజులు పూర్తికావడానికి ఇంకా 7 రోజులు మాత్రమే మిగిలి ఉందని... ఈ వందరోజుల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని, కష్టాలు అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనే విధంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. 100 రోజులు పూర్తయిన తెల్లారి నుంచే ప్రజల పక్షాన పోరాడుతూ ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సత్తాచాటుతాం మన్నారు. అనంతరం భూ క్రమబద్ధీకరణకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా చేపట్టాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మెన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల పాలిట శాపంగా మారుతోంది

బాలానగర్: కూకట్‌పల్లి జోన్ బృందం గత ఎన్నికలలో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను ఒక్కొక్కటి అమలు పరచకుండా ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వస్తే ఎల్.ఆర్.ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తానని చెప్పి, ప్రజలను మభ్య పెట్టిందని కానీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టి ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ క్రమంలోనే అధికారంలోకి రాకముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించాలంటూ గడువు విధిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలుచేసి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ తీరును ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులుగా రాబోయే రోజుల్లో ప్రభుత్వ తీరును నిరసిస్తూ మరిన్ని ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సివస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కార్పోరేటర్లు పగుడాల శిరీషాబాబూరావు, సబిహా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, ముద్దం నరసింహారావు, జూపల్లి సత్యనారాయణ రావు, మందాడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్ళు, అనుబంధ సంస్థ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.



ఎంపీ రాములకు ఘన సన్మానం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి.రాములును రాష్ట్ర బీజేపీ నాయకులు, మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆయన స్వగృహంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మంగీయ నాయక్, ధర్మానాయక్ జడ్పీటీసీ సభ్యులు, ఓబీసీ నాయకులు గోపినాథ్ తదితరులు ఉన్నారు.

ఆట స్థలం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

వాంబేకోటర్స్ సింగరేణి కాలనీలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో పిల్లలకు ఆట స్థలం, కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని కోరుతూ సైదాబా ద్ డిప్యూటీ తహసీల్దార్‌కు విన తి పత్రాన్ని బుధవారం అందజే శారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మహమూద్, బస్తీవాసులు శ్రీను, భారతి, లక్ష్మీ, జ్యోతి, కు మార్, జగత్, ఫాతిమా, ధనమ్మ, సరిత, ఎలీషా, బాలమ్మ, శకుంతల, బుచ్చమ్మ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

హాకీ సీనియర్ ఉమెన్ నేషనల్స్‌కు మీనా ఎంపిక



నవతెలంగాణ - హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న పి. మీనా ఈ నెల 14 నుంచి పూణేలో జరగనున్న హాకీ సీనియర్ ఉమెన్ నేషనల్స్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైంది. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జోత్స్నప్రభ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధ్యాపకులు విద్యార్థిని మీనాకు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయిలో హాకీ టీంకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని మీనా అన్నారు. అనంతరం అందుకు స్ఫూర్తినిచ్చిన అధ్యాపకులకు, తాతయ్య గట్టయ్యకు, తల్లీదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకులు డాక్టర్ జాహేదా బేగం, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆవేస్ మోయుద్దీన్, డాక్టర్ సురేష్ రెడ్డిలు మీనాకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు.

స్టాండింగ్ కమిటీ అత్యంత ప్రాముఖ్యమైంది

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- నూతనంగా ఏర్పాటైన స్టాండింగ్ కమిటీలో 14 అంశాలకు ఆమోదం



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అని, నిర్మాణాత్మక, ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకోవాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం మేయర్ అధ్యక్షతన జరిగింది. స్టాండింగ్ కమిటీ సభ్యులకు మేయర్ సాదరంగా స్వాగతం పలికి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీకి అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి గురువారం నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని మేయర్ తెలిపారు. జీహెచ్ఎంసీలో ప్రాపర్టీల, యుటిలిటీల గుర్తింపుకు జీ.ఐ.ఎస్ బేస్డ్ సర్వే మ్యాపింగ్ అమలుకు ఆమోదం తెలిపింది. కూకట్‌పల్లి మండలం ఎల్లమ్మ చెరువు నుండి డ్రైనేజీ గతంలో ప్రతిపాదించిన 1200 ఎంఎం డయాపైప్ లైన్‌కు మొత్తం రూ.274.00 లక్షల మంజూరు కాగా అవే నిధులతో 1600 ఎంఎం పైపు లైన్ వేయుటకు ఆమోదం తెలుపుతూ కమిటీ ఆమోదించింది. శేరిలింగంపల్లి మండలం నానక్ రాంగూడ రంగలాల్ కుంట వద్ద బ్యాలెన్స్ అభివృద్ధి పనులు, శేర్లింగంపల్లి మండలం హఫీజ్‌పేట్ కొత్తకుంట చెరువు వద్ద మిగులు అభివృద్ధి పనులను, కూకట్‌పల్లి మండలం మూసాపేట్ ముళ్ళ కత్వ చెరువు వద్ద అభివృద్ధి మిగులు పనులను చేసేందుకు సి.ఎస్.ఆర్ కింద ఒక సంవత్సరం పాటు పొడిగిస్తూ, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఎం.ఓ.యూ చేసేందుకు కమిటీ ఆమోదం. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి బర్లకుంట చెరువు పునరుద్ధరణ, కొత్తగూడ నేరెళ్ల కుంట చెరువు పునరుద్ధరణకు ఆమోదం లభించింది. మూసారంబాగ్ మూసీ నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా (1) అలీ కేఫ్, అంబర్‌పేట్ నుండి మూసారాంబాగ్ స్పైస్ రెస్టారెంట్ వరకు, ఆలీ కేఫ్ ఎక్స్ రోడ్, అంబర్‌పేట్ నుండి మూసారాంబాగ్ బ్రిడ్జి, అజామాబాద్ డివిజన్‌కు యుటిలిటీల షిఫ్టింగ్ కోసం అంచనా వ్యయం మొత్తం రూ.3,97,32,391లను పరిపాలన అనుమతికి సిఫారసు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. ఎల్బీనగర్ సర్కిల్ బైరామల్‌గూడ చెరువు నుండి సరూర్‌నగర్ చెరువు వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణానికి రివైజ్డ్ కోసం కమిటీ ఆమోదం లభించింది. జీహెచ్ఎంసీ పరిధిలో పారిశుద్ధ్యం, అడ్వర్టైజ్మెంట్‌పై రెండు అడ్ హాక్ కమిటీల ఏర్పాటుకు కమిటీ ఆమోదం తెలిపింది. చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా 31 జనవరి 2024 నెలకు సంబంధించిన ఆదాయ, వ్యయ నివేదికను కమిటీ ముందు పెట్టారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆవుల రవీందర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, కంది శైలజ, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, చింతల విజయ శాంతి, పొడవు అర్చన, ఫహాద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ ఖాదిర్, మహమ్మద్ నసీరుద్దీన్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, రఫత్ సుల్తానా, షహీన్ బేగం, సబీహ బేగంతోపాటు కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ.వీ.డీ.ఎం ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు, స్నేహ శబరీష్, ఈ.ఎస్.సీ జియా ఉద్దీన్, సీఈలు దేవానంద్, కిషన్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా మాధురి, చంద్రకాంత్ రెడ్డి, జయరాజ్ కెన్నెడీ, యాదగిరి రావు, జోనల్ కమిషనర్లు హేమంత్, అభిలాష అభినవ్, రవికిరణ్, వెంకన్న, సునంద, ముకుంద రెడ్డి, సీసీపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజి డా.రాంబాబు, కార్యదర్శి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి



- వీఎస్ఎన్ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ - చైతన్యపురి

మహిళలు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా రాణించాలని డాక్టర్స్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. మహిళా మండలి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతను సాధించాలని అన్నారు. మగవారికి ధీటుగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించారు. మానవ జాతికి మహిళ ఓ వరం అని, మహిళా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు కోరారు. మహిళలు సామాజిక సేవలో ముందు ఉండాలన్నారు. ఈ వేడుకలలో అధ్యక్షురాలు మమత, అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షురాండ్లు వక్కలంక అన్నపూర్ణ, రామలక్ష్మి, జ్యోతి, సరిత, అడ్డు నిత్య, సంధ్య, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలగింపు



నవతెలంగాణ - హస్తినాపురం

డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం వలన సమస్య కొన్ని రోజుల వరకు పునరావృతం కాకుండా ఉంటుందని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని రోషన్ దౌలాలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను బుధవారం తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం వలన డ్రైనేజీ నీరు సునాయసంగా బయటకు వెళ్తుందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి పూడికతీత పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆమె వెంట పెంటయ్య, భీమ్రాజ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో వైద్య శిబిరం



నవతెలంగాణ-హయత్ నగర్

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఉచితంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ రీత్యా ఒత్తిడితో ఉండే పోలీసులకు 6 నెలలకు ఒక్కసారి అయిన వైద్య పరీక్షలు తప్పనిసరి అని సూచించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇనిస్పెక్టర్ రామాంజనేయులు, ఎస్ఐలు దయాకర్ రెడ్డి, లింగారెడ్డి, మధు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ సైదిరెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

నూతన బాధ్యతలు చేపట్టిన సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డిని చంపాపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంబాయ్ యాదయ్య, ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుల జగదీష్ గౌడ్, స్థానిక నాయకులు గుండెబోయిన చందు యాదవ్, బీసీ సెల్ సెక్రెటరీ జగదీశ్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలదే పై చేయి



అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి

నవతెలంగాణ - సిటీబ్యూరో

దేశంలోని అన్ని రంగాల్లో మహిళలదేపై చేయి అని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సంగీతారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లిలోని అనంత న్యాయ కళాశాలలో బుధవారం జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో సంగీతారెడ్డి మాట్లాడారు. కొత్త ఇన్నోవేషన్స్‌లో భారతదేశం ఎప్పుడూ ముందుంటుందన్నారు. మహిళా సాధికారత కోసం న్యాయ శాస్త్ర విద్యార్థుల తోడ్పాటు అవసరం ఉందన్నారు. మహిళల రాజ్యాంగ హక్కులు, వాణిజ్య రంగంలో మహిళలకు ఉన్న ప్రాముఖ్యత, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వీ.చంద్రమతితో పాటు న్యాయ శాస్త్ర విద్యార్థులు పాల్గొన్నారు.

'మానస' లో దంత వైద్య శిబిరం



నవతెలంగాణ - చైతన్యపురి

జాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో బుధవారం డాక్టర్ ఎన్‌కెఎస్ అరవింద్, డాక్టర్ అనిరుధ్ మాథుర్, డాక్టర్ సిరి చందన ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానస మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలోని విద్యార్థులకు, వారి తల్లీదండ్రులకు, మానస సిబ్బందికి దంత వైద్య పరీక్షలు చేశారు. చిన్నారులలో ఉన్న దంత క్షయం, ఫ్లోరోసిస్, ప్లైయోరియా వంటి వివిధ దంత సమస్యలను గుర్తించినట్టు వైద్యులు వెల్లడించారు. దంత సమస్యలున్న పేద విద్యార్థులకు ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందుబాటు ధరలలో చికిత్స అందిస్తామని ఫౌండేషన్ వారు తెలిపారు. దంత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే దంత వైద్యుల వద్ద పరీక్ష చేయించుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్.అరవింద్ సూచించారు. ప్రిన్సిపాల్ లక్ష్మి తమ సంస్థలో ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాల, న్యూరో డెవలప్‌మెంటల్ క్లినిక్, వికలాంగుల కోసం వృత్తి శిక్షణా కేంద్రం వంటి వివిధ సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మానస డైరెక్టర్ మెర్సీ మధురిమ, మానస సిబ్బంది, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

'నారీ శక్తివందన్ మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుంది'



నవతెలంగాణ- నాగోల్

నారీ శక్తివందన్ అనేది మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు చట్టసభల్లో మహిళ ప్రాతినిధ్యాన్ని పటిష్టపరిచే సమగ్ర దృష్టితో కూడిన చట్టం అని, దీంతో మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున అన్నారు. నారీ శక్తివందన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగోలు డివిజన్‌లోని పోచంపల్లి ముత్యంరెడ్డి కన్వెన్షన్ హాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్‌లతో పాటు జమున హాజరై మాట్లాడారు. గతంలో వ్యతిరేకిస్తున్న నారీశక్తివందన్‌కు మద్దతు ఇవ్వాలని దేశంలోని మహిళా శక్తి అన్ని రాజకీయ పార్టీలను బలవంతం చేసిందన్నారు. నారీ శక్తివందన్ శాసన రంగాలలో సమతుల్య విధానాలను రూపకల్పనకు ఆదర్శవంతమైన పరిస్థితిని సృష్టిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్, పాదూరి కరుణ, కాలంశెట్టి లయ, నందికొండ గీత రెడ్డి, కొప్పెర శ్యామల, బండారు శైలజ, కేశిరెడ్డి పద్మారెడ్డి, రాధిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెట్రి బాక్స్‌లు అందజేత

నవతెలంగాణ- నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్, కొత్తపేట, ఎల్బీనగర్ ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు టీంయంఆర్ఆర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా పరీక్ష పాడ్లు, జామెట్రి బాక్స్‌లు అందజేశారు. ఈ పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పది వేల రూపాయలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పన్యాల జైపాల్ రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాయిరాం, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మైపల్ రెడ్డి, యుగేందర్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'ఎల్ఆర్ఎస్' హామీని నిలబెట్టుకోవాలని ధర్నా



నవతెలంగాణ - ఎల్బీనగర్

గత ఎన్నికల హామీలలో భాగంగా ఎల్ఆర్ఎస్‌ను పూర్తిగా నయా పైసా ఖర్చు లేకుండా చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే సామాన్య ప్రజలను నడ్డి విరిచే విధంగా ఎల్ఆర్ఎస్‌పైన సుమారు 20వేల కోట్ల రూపాయలు వసూలు చేసే విధంగా ఉందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజల తరవు నుండి బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైందని అన్నారు. బూటకపు హామీలు ఇచ్చి అమలు చేయలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్‌పైన నయా పైసా తీసుకోకుండా చేసేంత వరకూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీలు దయనంద్ గుప్తా, ఎగ్గే మల్లేశం, నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పలు డివిజన్ల తాజా, మాజీ అధ్యక్షులు, పలు విభాగాల చైర్మన్లు, ధర్మకర్తలు, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బడంగ్‌పేట్ కొత్త మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన బుధవారం పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని చెప్పి..నేడు మార్చి నెలాఖరు వరకు గడువు పెట్టడం ఏంటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళన, కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





చట్టసభల్లో బీసీల వాటా సాధనకు మహా పాదయాత్ర

నవతెలంగాణ-కూకట్‌పల్లి

చట్ట సభలో బీసీ వాటా సాధనకై మార్చి 1వ తారీకు బత్తుల సిద్దేశ్వరులు, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో, ప్రారంభమైన మహా పాదయాత్ర ఆరవ రోజుకి హైదరాబాద్‌కి చేరుకోవడం జరిగింది, ఈ మహా పాదయాత్రకి కూకట్ పల్లి వాస్తవ్యులైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ (ఓబీసీ) వర్కింగ్ చైర్మెన్ తూము వినయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర బీసీ వికాస సమితి అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, గాజుల అవినాష్, శ్రీకాంత్, కుమార్ తదితరులు తరలి వెళ్లి వారికి మద్దతు తెలియజేశారు. ఈ మహా పాదయాత్ర అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపానికి చేరుకొని వారికి ఘన నివాళు లర్పించారు. అదే విధంగా అక్కడి నుంచి ట్యాంక్ బండ్ పైన పుంజాల శివశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతు మన్నట్టు తెలియజేస్తూ, సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ఆధ్వర్యంలో ట్యాంక్బండ్‌పై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి యాత్రని కొనసాగించారు. ఈ



సందర్భంగా తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విన్నపాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మిగతా మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తానని వారు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

'మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మున్నూరు కాపు కార్పొరేషన్ సాధనకై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం యూత్ కన్వీనర్ పుప్పాల భాస్కర్ పటేల్, అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ఎండీఎఫ్ ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు గత ప్రభుత్వము ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మున్నూరు కాపుల అభివృద్ధి కోసం బీసీలలో అన్ని కులాలకు పథకాల రూపంలో వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. మా యొక్క మున్నూరు కాపుల కులాభివృద్ధి కోసం మాకు ఏమీ ఇవ్వలేదు కావున ఫైనాన్స్ కార్పొరేషన్ ఇవ్వాలని కోరారు. కాని గత ప్రభుత్వం ఇవ్వలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పార్టీలను మ్యానిపోస్టులో కార్పొరేషన్ పెట్టాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టినారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఈరోజుకి 80 రోజులు పూర్తకాగా, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి, బాల బాలికల హాస్టల్, భవన నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలు, కోక పేట ఆత్మగౌరవ భవన నిర్మాణం కొరకు రూ.20 కోట్ల ఇవ్వాలని గౌరవ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, సహచర మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ 64 మంది శాసనసభ్యులకు వినతి పత్రాలు అందజేస్తాం. కావున పార్లమెంట్ ఎన్నికల ముందు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు శివ, రాష్ట్ర పబ్లిసిటీ సెక్రెటరీ సాయిని శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, దూలపల్లి సలహాదారు బుర్గుభవి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట అధ్యక్షులు ఔచర్ల లక్ష్మీనారాయణ, గజులరామారం అధ్యక్షులు రావుల రాజు, చింతల్ సంఘం అధ్యక్షులు నరేందర్, కుల బాంధవులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ పార్క్‌లో ఓపెన్ జిమ్

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
నవతెలంగాణ-కూకట్‌పల్లి



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల సీనియర్ సిటిజన్ పార్క్‌లో రూ.20 లక్షల అంచనా వ్యయంతో, ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలును కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావుతో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ పార్క్‌లో, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే పిల్లలు,పెద్దలు, వృద్ధులు వ్యాయామం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందనీ గాంధీ పేర్కొన్నారు. అలాగే పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగిందని, అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని గాంధీ తెలియచేసారు. రాబోయే రోజులలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీలలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. పార్క్‌ను అన్ని రంగాలలో సుందరికరించి, అన్ని హంగులతో అన్ని రకాల మౌళిక వసతులతో సుందరికరిం చి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, నాయి నేని చంద్రకాంత్ రావు, రాంచందర్, కార్తిక్ రావు, హిమగిరి రావు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో బండి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదం వలన ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మేకల, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, మాధవరం రాంచందర్ రావు, నర్సింగరావు, సునీల్ యాదవ్, గోవింద్, నాగార్జున, జ్యోతి, రాజేందర్, అనిల్, భాను, మేఘనాత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మంచి మాటలు

జీవితం-సమయం ఈ రెండు ప్రపంచానికి అత్యుత్తమ ఉపాధ్యాయులు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవితం చెబుతుంది. జీవితం ఎంత విలువైందో కాలం బోధిస్తుంది.

సమయాన్ని వృధా చేయడమంటే నిన్ను నువ్వు నాశనం చేసుకోవడమే

మనం ఇష్టంగా చేసే పనికి సమయం లేకపోవడం అంటూ ఉండదు...

అభ్యాసం లేని చదువు జీర్ణం కానీ అన్నం ఒక్కటే..

CHANGE OF NAME

I, CHANNAMALLU NIMESHA W/o CHIGURUPATI CHIRANJEEVI (Old Name), R/o. Flat No.209, SM Arcade, Chandanagar, Serilingampally(Mdl), K.V. Rangareddy Dist.-500050. I have changed my name **CHIGURUPATI NAIMESHA** W/o CHIGURUPATI CHIRANJEEVI (New Name) for all purposes.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : HAYATHANGAR
OS.NO.591 OF 2023

Between:
Ch.Deepthi ...Plaintiff
And
S. Venkat Reddy & others .....Defendants

To,
S. Venkat Reddy S/o. Late. S.Jagan Mohan Reddy, Occ: Business, R/o.2-63, Kuntloor Village, Abdullapurmet Mandal, R.R. District.

Take notice that the Hon'ble that the plaintiff filed a suit against you and others vide OS.No.591 of 2023 pending on the file of Hon'ble Additional Junior Civil Judge, Hayathnagar.

The Hon'ble Court orderd for Publication calling upon you physically before the Hon'ble Additional Junior Civil Judge on 14-03-2024 at 10.30 AM either directly or through an advocate. Failing which the Hon'ble Court proceeds further to the next step.

//BY ORDER OF THE COURT//
Rama Murthy
Advocate
1-9-34/C/7, Ramnagar,
Hyderabad- 500 020.

మహారాజ శ్రీ పశ్చిమ గోదావరి జిల్లా. తాడేపల్లి గూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.508/2022

Between:
ఆకుల దేవి పద్మజ .... వాది

V.S

తణుకు లక్ష్మణ కుమార్ ...ప్రతివాది

To
తణుకు లక్ష్మణ కుమార్ S/o రామ చంద్రరావు శ్రీ అష్టలక్ష్మి టెంపుల్ ఎదురుగా సాయి అపార్టు మెంట్,ప్లాటు నెం.203 కొత్తపేట.వయా దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్-500035, తెలంగాణా

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీపై వాది తనకు రావలసిన బాకీ నిమిత్తం చేసిన దావాలో ఎన్నిసార్లు తనకు రావలసిన బాకీ నిమిత్తం చేసిన దావాలో ఎన్నిసార్లు మీకు దావా సమనులు కోర్టు నుంచి పంపించినాను మీరు ఉద్దేశపూర్వకంగా దావా సమనులు తీసుకోకుండా నిరాకరించినందున కోర్టు వారు మీపై దావా సమనులను పేపరు ప్రకటన ద్వారా వేయవలసినదిగా ఆర్డరు చేసినారు.

కావున పై నెంబరు దావాలో మీరు తేది.22-03-2024వ తేదీన ఉదయం 10.30ని॥ పై కోర్టులో అనగా తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీఆక్షేపనలు తెలుపుకోవలసిన దిగా ఇందుమూలముగా తెలియజేయడ మైనది.లేని ఎడల మీ పరోక్షమున పై దావా తీర్మానించబడనని ఇందుమూలముగా తెలియ జేయడమయినది.

తాడేపల్లిగూడెం,
తేది:06-03-2024

కె.మణి కుమార్
అడ్వకేట్,తాడేపల్లిగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా
ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం: 08818244620

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT MALKAJGIRI
O.S. NO.219 OF 2022

Between:
L. Anupama and others ...Plaintiffs
And
Kotla Naresh Reddy and others ....Defendants

To
04. Mrs. Bhukya Soni W/o Bhukya Lamla
05. Mr. Bhukya Yungandhar S/o Bhukya Lamla
06. Mr. Bhukya Ranjithkumar S/o Bhukya Lamla
D4 to D6 are residing at:
Plot No.39, South Part, Sri Sai Baba Nagar Colony, Dammaiguda, Keesara, Hyderabad - 500 083. ...Defendants

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10- 30 AM on 03-04-2024 in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. J.B. KAVITHA,
Advocate,
Plot No. 102, Vimala Devi Nagar,
Vishunupuri Colony, Malkajgiri,
Secunderabad.
Cell: 7995017844

IN THE COURT OF THE HON'BLEIVTH ADDL. DIST. JUDGE,SANGAREDDY DIST AT: SANGAREDDY
AS.No. 132 OF2018
&
I.A. no. 1166 of 2018

Between:
Anavathi @ Anitha and Others ...Appellants.
AND
Smt. PadmavathiLaxmamma and Others. ...Respondents.

NOTICE

To
Popurin Vijaya, W/o P.A. Chowdary, aged about: 68 yrs, Occ: Household, R/o Plot no. 55, Phase I, Kamlapuri colony, Hyderabad. ...Respondent No. 11.

Take notice that, my clients, P. Anavathi @ Anitha, B. Vidyavathi and P. Jyothi filed anAppeal no. 132 of 2018 before the above Hon'ble court against you and others. That the Hon'ble court ordered for publication for your appearance in the above case and said case is posted on 07-03-2024 at 10.30 AM for your appearance before the said court. If you fails to appear on the said date the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
P. VISHNUVADHAN REDDY,
G. SURESH KUMAR,
Advocates, Sangareddy,

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.No. 26 OF 2023

BETWEEN:
Manjula and others .... Plaintiffs
AND
Kongal Reddy and others .... Defendants

To,
3.Smt I.Kalpana W/o Venkateshwarulu, Aged about 55 years, Occ: Service, R/o Plot No.5, Bulkampet, Hyderabad.

NOTICE

Take notice that the above named Plaintiffs filed the Suit against you and others suit for perpetual injunction in respect of suit schedule properties on the file of Hon'bleSENIOR CIVIL JUDGEAT SANGAREDDY. The said case is posted to 16-04-2024 at 10-30 A.M for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
S.ARUN GOUD
Advocate,
Sangareddy

IN THE COURT OF THE HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. METROPOLITAN MAGISTRATE AT MEDCHAL
O.S. No. 323 OF 2020.

BETWEEN
NCL BUILDTEK LIMITED
Previously known as M/s. NCL ALLTEK AND SECCOLOR LTD PLAINTIFF
And
M/s. Nidhi Constructions Rep by Ashok Kumar Boppana and another DEFENDANTS

To,
1. M/s. Nidhi Constructions Rep by Ashok Kumar Boppana Occupation: Proprietor, Office at Flat No. 302, Plot No.100 and 101, Hari Hara Heavens, KTR Colony, Road No. 5, Balaji Nagar, Nizampet Village, Kukatpally, Quthbullapul Mandal, Medchal –Malkajgiri District – 500090.
2. Ashok Kumar Boppana, S/o. B. Rama Mohan Rao Occupation: Proprietor, M/s. Nidhi Constructions, Office at Flat No. 302, Plot No. 100 and 101, Hari Hara Heavens, KTR Colony, Road No. 5, Balaji Nagar, Nizampet Village, Kukatpally, Quthbullapul Mandal, Medchal – Malkajgiri District – 500090.

WHEREAS the above mentioned plaintiff i.e NCL BUILDTEK LIMITED has filed a suit against you for recovery of money and you are hereby required to appear before above mentioned court on 02-04-2024 at 10:30 A.M in person or through an Advocate duly instructed by you and your are required to produce on that day all the documents upon which you intent to rely in support of your defence, failing which the matter will be determined in your absence.

By order of the Court.
S. Ajay Kumar
Advocate, Office at: 1-1-700/B/9,
Gandhi Nagar Hyderabad. 9849184616

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం **Tenancy special officer (Andhra tenancy act) (Principal junior civil judge)** వారి కోర్ట్ లో
E.P.No: 99/2010
IN
ATCNO: 80/2000

పిటిపినర్: యస్.వి.వి.మోహన రాఘవాదేవి
VS
రెస్పాండెంట్లు :**1. వెదుళ్ళ అంజినేయులు**
2. వెదుళ్ళ హిమ వాణి
3. వెదుళ్ళ శ్రావణి

పై నెంబర్ E.P NO : **99/2010 పిటిషన్ లో 3.వ రెస్పాండెంటు అయినా వెదుళ్ళ శ్రావణి D/O లేటు వి. నరసింహారావు** C/O kదామోదరావు, F.NO : 503 5TH FLOOR, 5th BLOCK, Pristine palace appartments, balaji layout, Gajularamaram, Quthbullapur mandal, Medichel district, Hyderabad, Telangana. Medichel district court అను వారికి నోటీసులు కోర్ట్ ద్వారాను రిజిస్టర్ పోస్ట్ ద్వారా జరగనందున substituted సర్వీస్ ద్వారా అమలు జరుపుటకు గాను ది : 12-3-2024 వ తేదికి వాయిదా వేసినారు కావునా 3. వ రెస్పాండెంటు నదురు వాయిదా రోజు: ఉదయం గం" 10.30 ని"లకు పై కోర్ట్ లో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల 3.వ రెస్పాండెంటు పరోక్షయందు పై పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(By order of th court)
కాళ్ళకూరి కుసుమ హరనాథ్
అడ్వకేట్,
తాడేపల్లిగూడెం
cell no **9963954564**

మహారాజ శ్రీ పశ్చిమ గోదావరి జిల్లా. తాడేపల్లి గూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.504/2022
IN
O.S.No.508/2022

Between:
ఆకుల దేవి పద్మజ .... పిటిషన్

V.S

తణుకు లక్ష్మణ కుమార్ ...రెస్పాండెంట్

To
తణుకు లక్ష్మణ కుమార్ S/o రామ చంద్రరావు శ్రీ అష్టలక్ష్మి టెంపుల్ ఎదురుగా సాయి అపార్టు మెంట్,ప్లాటు నెం.203 కొత్తపేట.వయా దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్-500035, తెలంగాణా

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీపై పిటిషనర్ తనకు రావలసిన బాకీ నిమిత్తం చేసిన షిటిషన్‌లో ఎన్నిసార్లు మీకు నోటీసులు కోర్టునుంచి పంపించినాను మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా నిరాకరించినందున కోర్టు వారు మీపై నోటీసులను పేపర్ ప్రకటన ద్వారా వేయవలసినదిగా ఆర్డరు చేసినారు.కావున పై నెంబరు పిటిషన్‌లో మీరు తేది.22-03-2024వ తేదీన ఉదయం 10.30ని॥పై కోర్టులో అనగా తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపనలు తెలిపికోవలసినదిగా ఇందుమూల ముగా తెలియజేయటమైనది.లేని ఎడల మీ పరోక్షమున పై పిటిషన్ తీర్మానించబడునది. ఇందుమూలముగా తెలియజేయటమయినది.

తాడేపల్లిగూడెం,
తేది:06-03-2024

కె.మణి కుమార్
అడ్వకేట్,తాడేపల్లిగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా
ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం: 08818244620

SUMMONS
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : VEMULAWADA
O.S.No. 192 OF 2022

Between:
Bodla Gattaiah & another ...Plaintiffs
AND
Bodla Anil Kumar & others ...Defendants

To,
Bodla Anil Kumar S/o Gattaiah, Age: 50Yrs, Occu: Business, R/o: Swarna Residency Mamidipally Road, Velankani Nagar, Shamshabad, Hyd- Pin 501218

Whereas, the plaintiff above named has instituted a suit against you for Perpetual injunction of the suit schedule property. You are hereby, summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all to material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question as the **15th day of April, 2024 at 10-30 A.M** to answer true claim and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defence. Take Notice that day all the default of your appearance on that day, the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
ADVOCATE FOR THE PLAINTIFF
DIVAKAR NAKKA,
M.Com., LLB.
ADVOCATE
H.No. 10-4-171/1/2C/2, Balnagar,
VEMULAWADA-505 302, Dist.
Rajanna Sircilla.: 96666 06435

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:: HYDERABAD
AT: HYDERABAD
O.S.No. 4756 OF 2021

BETWEEN:
STATE BANK OF INDIA
PBB Abids Branch, 5-4-5,
Padmavathi House, Near GPO,
Abids, Hyderabad-500 001. Rep. by its Authorized Officer, ...PLAINTIFF
AND
SRIUDHARI MALLIKARJUNA NAIDU, S/o. U.Nagamallappa Naidu, ...DEFENDENT

To
SRI.V.LINGA SWAMY, S/o. V.KRISHNAIAH, Occ: TSRTC Driver, Staff No. 177198, O/o. The Depot Manager, Suryapet, Nalgonda District-508104.
& R/o. 10-62, Kondamallepalli, Chinaadiserla Palle, Nalgonda District, Telangana - 508243

Take notice that the abovenamed plaintiff have instituted the above suit against you for recovery of outstanding amount of Rs.3.66,627.10/- (Rupees Three Lakhs Sixty Six Thousand Six Hundred Twenty Seven and Paise Ten Only) along with interest from the date of suit till the realization together with subsequent interest. You are hereby directed to appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court Hyderabad at Hyderabad in person or through your counsel on 18.03.2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence as per law.

//By order of the Court//
K.JAYARAJ
ADVOCATE

ప్రకటన
మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి న్యాయ స్థానం సిరిసిల్ల, జిల్లా: రాజన్న సిరిసిల్ల గారి సన్నిధిలో
I.A.No. 107 of 2023
IN
U/R.A.S.No. of 2024

చొప్పదండి నర్సింహచారి ....పిటిషనర్
మరియు
తాళ్ళపెల్లి రంగవ్వ మరియు ఇతరులు. ... ప్రతివాదులు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ చొప్పదండి నర్సింహచారి తండ్రి: వెంకటస్వామి, వయస్సు: 61 సం॥లు, నివాసం: ఇంటి నెం1-1-91, విశ్వబ్రాహ్మణ వీధి, సిరిసిల్ల, జిల్లా రాజన్న సిరిసిల్ల గారు గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి న్యాయస్థానం, సిరిసిల్ల, జిల్లా: రాజన్న సిరిసిల్ల గారి న్యాయస్థానంలో ప్రతివాది నెంబర్లు 1 నుండి 7 వరకు గల వారి పై అప్పీల్ దావా కండోనేషన్ డీలే దరఖాస్తుతో పాటుగా దాఖలు చేయడం జరిగింది. అట్టి దావాలో ప్రతివాది నెంబరు 6గా, చూపబడిన మీరు అనగా బుర్ర కౌలస్య భర్త: బాలరాజు గౌడ్, ని॥ సైదాబాద్, హైదరాబాద్ అను మీకు కోర్టు నుండి నోటీసులు పంపించినప్పటికిని అట్టి నోటీసులు వివిధ కారణాలచేత వాపసు రావడం జరిగింది. అందువల్ల నా క్లయింట్ అయిన పిటిషనర్ గారు కోర్టు వారి నుండి పొందిన ఉత్తర్వుల క్రమం ఈ నోటీసును జారీ చేయడం జరిగింది.అట్టి ఐ.నెం. 107/2023,తేది: 12.03.2024 రోజున ఉదయం 10.30 ని॥లకు పై న్యాయంస్థానంలో హాజరు కొరకు కలదు. కావున తేది: 12.03.2024 రోజున నీవు గాని, నీవు, నీ లడ్వకేట్ ద్వారా గాని పై న్యాయంస్థానంలో హాజరై తగు జవాబు ఇచ్చుటకు గాను ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయనైనది. ఒకవేళ కోర్టులో పై తేది రోజు మరియు సమయమునకు హాజరు కానిచో నీ పరోక్షంలో చట్టప్రకారంగా ఏకపక్ష నిర్ణయం తీసుకోనబడునని ఈ ప్రకటనద్వారా తెలియజేయడం జరిగినది.

// కోర్టు వారి ఉత్తర్వు క్రమం //
స్థలము : సిరిసిల్ల
: 06-03-2024

ఇట్లు,
గోవింద్ భాస్కర్,
న్యాయవాది, సిరిసిల్ల జిల్లా రాజన్న సిరిసిల్ల
సెల్: 9440461968, 8519863030
ఇ.నెంబరు : 8-4-34/2/1, గాంధీనగర్, సిరిసిల్ల
జిల్లా: రాజన్న సిరిసిల్ల

IN THE COURT OF THE HON'BLE PRLDISTRICT JUDGE CUM FAMILY COURT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
G.W.O.P.No.23 of 2024

Between:-
Smt.Zainab Begum & others ...Petitioners
AND
All Concerned ...Respondents

To
All Concerned,

Please take notice that the above named Petitioner filed the above G.W.O.P. to appoint the petitioner as guardian of her (5) minor daughters namely Humera Jabeen, Umaima Jabeen, Asma Jabeen, Bushra Jaben and Ifra Jabeen as well as permit her to alienate the petition schedule property which including the shares of her (5) minor daughters in the portion of H.No.43-458/3B in Sy.No.403/1, admeasuring 200.00 square yards or 167.20 square meters out of 611 sq.yards, situated at RTC Colony, Moula ali, within the limits of GHMC Malkajgiri Circle & Mandal, Medchal-Malkajgiri District, and the matter is posted to 19-03-2024 for appearance, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 19-03-2024 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

// By order of the Court //
AJAY KUMAR BOBBALA
Advocates
#30-57/5, Ganeshnagar Old
Safilguda, Malkajgiri Hyderabad.
Cell: 9550703060.

మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు కల్వకుర్తి నాగర్‌కర్నూల్ జిల్లా
O.S.No. 443 of 2022

Between:
వెంకయ్ పల్లి @ జంగిడి లక్ష్మమ్మ .... వాది
మరియు
సద్దాం బిన్ సాయిద్ జైది ....ప్రతివాది

NOTICE

To
Saddam Bin Sayeed Jaidi S/o Ahmed Jaidi Bin Sayeed,Age.36 years,Occ.Bin R/o H.No.18-11-31/6/9 Fasitu Nagar.Jamal Banda Hyd.

శ్రీమతి **Venkampally Laxmanna @ Jangidi Laxmamma W/o Anjaneyulu Age; 41Years,occ;coolic R/o Divitipally(v) Mahabubnagar Mandal and Dist.** గారు **Sy.No. 0164/u extint 1.00gts situated at** రేవల్లి గ్రా॥.ఊర్కొండ మం॥ నాగర్‌కర్నూల్ జిల్లా **suit for declation** కోసం మీపైన గౌరవనీయులైన **Junior civil Judge At.Kalwakurthy** కోర్టులో దావా వేసియున్నారు.

దావా నెం 443/2022 ఇట్టి దావా మీ హాజరు కొరకు ఉన్నది మీకు ఎన్ని సార్లు సమాన్లు పంపిగాని మీరు కోర్టుకు రావడం లేదు కావున మీరుగాని మీ తరుపున న్యాయవాదితో గాని 28/03/2024 నాడు ఉదయం 10.30 గం॥ లకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి నందు హాజరు కాగలరు.లేని యెడల మీకు వ్యతిరేకంగా కోర్టు వారు తీర్పు ఇవ్వడం జరుగు తుంది

// కోర్టు ఉత్తర్వుల ప్రకారం //
V.Venkat Reddy,A.Mallesh,CH.Srinivas
Advocates
Kalwakurthy
Cell:9177136139

IN THE HON'BLE COURT OF THE II ADDL DISTRICT JUDGE: R.R. DISTRICT
AT: L.B.NAGAR
I.A.NO. 67 OF 2014
IN
O.S. NO. 383 OF 2013

BETWEEN:
Smt. Singi Reddy Laxmi and others ......Petitioners// Petitioners/Plaintiffs
AND
Smt. A.Kalavathi and others. ..... Respondents/Respondents/ Defendants
AND
Kasiwalr Rama Rao and others ....Respondents /Third parties/ Proposed Defendants 25 to 73

To
1. Smt.M.Vijaya Laxmi, W/o. M.Ranganayakulu,Aged about:40 years, Occ: House Wife,R/o. H-No: 4-9-648, Vinayaknagar Colony, Hayathnagar (V) & (M), R.R.District-501
2. Smt.Soudarapally Vimalamma, W/o. Anand Prasad,Aged about:35 years, Occ: Teacher,R/o. Plot No.14, Opp: Ayyappa Swamy Temple, Hayathnagar (M), R.R.District.505.

Please take notice in the above I.A., as the above Petitioners /Plaintiffs have filed the above I.A., in the above suit for impeladment of you both as the Defendant Nos. 43 &56 in the above suit and which is posted for your appearance on 22-03-2024 at 10.30A.M. Please make it convenient to attend the above Court on the time and date mentioned herein above in the above I.A., otherwise the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
(G.RAGHUPATHI REDDY)
(K. PAVAN KUMAR)
(K.SHARADHA RANI)
ADVOCATES
2-2-161/68, Madhura Nagar,
Macha Bollaram, Hyderabad-10.
Cell No.9014666699

BEFORE THE HON'BLE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE,MEDCHAL MALKAJGIRI DISTRICT
AT MALKAJGIRI
O.S. NO. 185 OF 2024

BETWEEN:
Smt. Konda Devi ...Plaintiff
AND
The Tehsildar, Malkajgiri Mandal &Others ...Defendants

To,
All Concerned

Please be informed that Smt. Konda Devi, the plaintiff herein, has filed the above suit to be declared the Legal heir of Late Sri. Konda Achutha Raju.

Please take notice that the above suit is posted to 27-03-2024 for your appearance in the aforementioned matter. You are hereby directed to appear either in person or through counsel, on 27-03-2024 at 10:30AM before the aforementioned Court and if you fail to appear, the matter will be decided in your absence as per law.

-BY ORDER OF THE COURT-
K. MOHAN
G. RAM BABU
M. VIJAYA KRISHNA
NITISH KAROOR
K. SWATHI
ADVOCATES
Flat No: 14, Ist Floor,
Madhukunj Apartments
Opp. City Civil Court,
S.P. Road, Secunderabad-03

COURT NOTICE IN THE COURT OF THE HONORABLE IV ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT: LB NAGAR
O.S.No. 1082 of 2021

Between
Butti Anitha ...Plaintiff
And
Sanyasi @ Madhanam Chinna Yadaiah and others ...Defendants

To
1) Hanamanth Rao son of Yashvanth Rao, R/o H.No.SPD-24, Sanghi Nagar, Hayathnagar Mandal Ranga Reddy District Telangana -501511
2) Guduru Sarika, wife of G. Amarender Reddy, Ro. H.No.8-1-204, Karmanghat Old Village, Saroorngar Mandal Ranga Reddy District Telangana -500079
3) A. Srinivas son of Late Veeresham, R/o, Plot No.47/A, J.P. Homes, Chinthalkunta, L.B. Nagar, Ranga Reddy District Telangana - 500074

NOTICE TO DEFENDANTS/RESPONDENTS No.22, 25 & 47

Take notice that, the Plaintiff Petitioner has filed the Suit bearing O.S.No. 1082 of 2021 for Partition and separate possession. The said O.S.No. 1082 of 2021 and I.A.No.658 of 2021 is posted on 19.04.2024 for appearance in the said court at 10.30 AM in default, the matter will be taken up heard and decided exparte in your absence. This Notice is issued as per the direction of the Hon'ble Court.

Sd/-
P. Nageshwara Rao
Advocate
#H.No.5-3-103/1, Plot No. 22/ B
Road No.9,Gowathaminagar,
Vanasthalipuram, Hyd-70.
Cell 9866172136

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDHCAL-MALKAJGIRI DISTRICT AT L. B. NAGAR
O.S.No.1876 of 2022

BETWEEN:
Union Bank of India,
Ramanthapur Branch,
Rep. by its Branch Manager .....Plaintiff
AND
M/s. Metro Signs,
Rep. by its Proprietor Sri. Mohd. Altaf ....Defendant

To
M/s. Metro Signs, Rep. by its Proprietor Sri. Mohd. Altaf,S/o Pasha, Aged about 36 years, R/o Plot No.2-3-508/A/1,Owaisi Nagar, Amberpet, Hyd, Telangana – 13.

Whereas the Plaintiff Banker has instituted a suit on 05-02-2022 against you for RECOVERY OF LOAN DUE AMOUNT OF Rs.3,73,461.95 paise with consequentail interest and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 27th day of March, 2024 at 10-30 O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file your answer (written statement) within 30 days from the date of publishing of this summon in your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance and to file your written statement within 30days the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT DATED 01-03-2024)
Yours Sincerely,
NOOKA JAGANNADHAM AND ANOTHER
Advocates,
Mobile No.9440553770,
9640597419,

CHANGE OF NAME

I,Thummanapally Sai Prasanna D/O T.Rangarao R/O plot 15, bahadurpally,Mdl dundigal gandimaisamma,dist medchal,TS,50043.changed my name as **Aishwarya Rao Thummanapally D/O T.Rangarao**

IN THE COURT OF HON'BLE I ADDITIONAL METROPOLITAN MAGISTRATE-CUM- I JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT: L.B.NAGAR
OS.NO. 580 OF 2023

Between
1. Sri. K. Krishna Rao S/o Late K.Balaiah,Aged about 50 Years, Occ: Business.
2. Sri. K. Nagaraju S/o Late K.Balaiah,Aged about 40 Years, Occ: Business.
3. Sri. K. Jagadeesh kumar S/o Late K.Balaiah,Aged about 38 years, Occ:Business.All are residing at H.No. 11-6-125,Cheruku thota Colony, Saroor nagar,R.R District, Telangana State. ...Petitioners/Plaintiffs
AND
1. M/S. Sri Sapthagiri Constructions (A Partnership Firm, regd. no. 1238/2004)
Represented by its Managing Partner.
Sri. M. Vijay Kumar S/o M. Janardhan,Aged about 32years, Occ: Business,Office at D.No. 18-78, Flat No. 201,Balaji Nivas , V.V Nagar Road,Chaitanyapuri, Dilsukhnagar, Hyderbad.
Telangana State.
2. The Greater Hyderabad Municipal Corporation,G.H.M.C-Circle-5, Rep.by its Deputy Commissioner,Saroornagar, L.B. Nagar, R.R.District ...Respondents/Defendants

PUBLIC NOTICE

Take notice that the plaintiffs herein have filed the above suit for Suit for Declaration & Perpetual Injunction agricultural of land property bearing Plot Nos. 26, 27, 31, and 32, admeasuring 600 square yards each, Situated within Survey No. 150 of Cherukuthota Colony, Saroornagar Mandal, L.B. Nagar R.R District, Telangana State and bounded by:North: 20 wide Road, South: Road & Neighbors House. East: 25 Wide.Road. West: 40 wide Road, against the Defendant No.1. The above suit is posted on 11-03-2023 for your appearance. If any person interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble court at 10.30 A.M. by person or through an advocate failing which the matter will be decided on merits.

// By the order of the court//
M/S S.P. LAW COSULTANCY
SRINIVAS PENDOTA &
T. Padmakar
Advocates.
Shop No.31, Rajani Gandha
Complex, Kamala Nagar,
Gaddiannaram, Chaitanyapuri,
Hyderabad – 500 060.
Counsel for Petitioners.

IN THE COURT OF HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT, AT KAPRA, SECUNDERABAD
O.S. NO. 1123 OF 2022

Between:
MS. A. Padmaja W/o AJN Swamy ....Plaintiff/ Petitioner
And
Mr. K. Narayana Rao and Others. ...Defendants/ Respondents

To
Mr. P. G. Venkateshwaran S/o P.V. Gopala Krishna Iyer, Aged 48 yrs, Occ: Employee, R/o 19-9, Kalyanpuri, Uppal, Hyderabad - 500039.(Respondent - 4.)
Mr. Virasat Rasool Khan S/o Md. Fazal Rasool Khan, Aged 61 yrs, Occ: Business, R/o 3-4-494, Barkatpura, Hyderabad - 500'027. (Respondent - 5.) ....Defendant No's 4 & 5

NOTICE

Please take notice that the above named plaintiff has filed the above said suit against you i.e. Defendant No's 4 & 5 for declaration and recovery of possession and grant perpetual injunction in respect of Schedule Property All that land admeasuring Acres 0-04 Guntas which is equivalent to 484 Sq. Yards in Survey No. 805, situated at Block No. 22, Chiluka nagar, Uppal Khalsa Village, Uppal Mandal, R.R. District and bounded by
1. North: Land in Survey No.806, of Uppal Kalsa village; 2. South: Land in Survey No.806 & 807 of Uppal Kalsa village;
3. East Land in Survey No.806, of Uppal Kalsa village;
4. West : Land in Survey No.809, of Uppal Kalsa village.

The above suit is posted on 1st May 2024, for your appearance. So please make it convenient to appear before the said Hon'ble court at 10-30 A.M. on Dt. 1/5/2024 in person or through an advocate, failing which the matter will be decided on merits of the case, in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
K.SEETHARAMA RAO
N. NARASINGA RAO
ADVOCATES
H.No. 1-3-183/40/68/C/2 GANDHINAGAR, HYDERABAD-80
Cell No. 9948130900

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


హైదరాబాద్

గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

తెలంగాణ భాషా విధానంతో ఓ కొత్త చిత్రం..

నవతెలంగాణ-ఘట్కేసర్

తెలంగాణ భాషా విధానంతో ఘట్కేసర్ మండలంలో ఓ కొత్త చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు సినిమా డైరెక్టర్ భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో యాస భాష పని విధానం పల్లెటూరు వాతావరణం పిల్లలు ఆటలు పాటలు విధానాలతో పాటు రకరకాల కార్యక్రమాలతో సినిమా నిర్మించబోతున్నట్టు ఆయన తెలిపారు ఈ చిత్రంలో నటించాలని ఆసక్తి ఉన్నవారు డైరెక్టర్ భాస్కర్ వాట్సాప్ నెంబర్ 9502159947కు చిన్న నుంచి పెద్దల వరకు ఫోటోలు పంపాలని ఆయన కోరారు



వాహన తనిఖీల్లో రూ. 17.5 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-ధూల్ పేట్

వాహనాల తనిఖీలో అక్రమ డబ్బు రూ. 17.5 లక్షలు షాహినాథ్ గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఎల్. బాలు చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నతాధికారుల సూచ నల మేరకు బుధవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో పోలీసులు గోషామ హల్‌లోని అలస్కా ఎక్స్ రోడ్స్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు. సబ్ ఇనిస్పెక్టర్ కె లక్ష్మయ్య, ఏఎస్ఐ బి జయరాజు, పిసిలు జి. పవన్ కుమార్, ఎం కిరణ్ కుమార్, సిబ్బంది తో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో చిక్క విక్రమ్ గౌడ్ అనే వ్యక్తి వాహనం తనిఖీ చేయగా రూ. 17.5 లక్షల నగదు బయట పడ్డాయి. వాటికి సంబందించిన సరైన పత్రాలు లేకపోవడం, సరైన సమాధానం ఇవ్వకపోవడంతో డబ్బు స్వాధీనం చేసుకున్నారు. చిక్క విక్రమ్ గౌడ్ మేడ్చల్ జిల్లా, పోచారం మండలం అన్నోజిగూడ, సాయి నగర్ కాలనీకి చెందిన ప్రయివేటు ఉద్యోగి అని తెలిసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ విధ్వంస కారులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు : బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



గత తొమ్మిదిన్నర ఏండ్ల పాటు తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించడంతోపాటు, రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిన బీఆర్ఎస్ వ్యవహార శైలికి ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం తెలిపిన విషయం బీఆర్ ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ హామీలను అమలు చేస్తూ, 100 రోజుల పాలనలోనే ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయాలన్న ధోరణితో బిఆర్ఎస్ వ్యవహరిస్తున్నదన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఎల్ అర్ ఎస్ విషయంలో ప్రజలకు న్యాయం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న అక్కసుతో ధర్నాలు చేస్తూ ప్రజలను మరోసారి పార్లమెంటు ఎన్నికల్లో తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలో చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడంతో పాటు అక్రమ నిర్మాణం ప్రోత్సహించి కోట్లు దండుకున్న బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై పసలేని ఆరోపణలు చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పై అసభ్యంగా మాట్లాడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు చేస్తామని బండి రమేష్ తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు అదృశ్యం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



వేర్వేరు ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన విరాల ప్రకారం... గాజుల రామారం, సుభాష్ చంద్రబో స్ నగర్, జాంగిర్ బస్తికి చెందిన కిషన్ లాల్,అంబికాభార్యా భర్తలు, ఒక కుమారుడు 12 ఏండ్ల మణికంఠ ఉన్నారు.కిషన్ లాల్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదిలా ఉండగా భార్యాభర్తలు తరచుగా గొడవ పడేవారని ఇరుగుపొరుగువారు తెలిపారు.గత సంవత్సరం నవంబర్ నెల 13 న ఇంటికి తాళం వేసి అంబిక కుమారుడుని తీసుకొని వెళ్ళిపోయింది.రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చిన కిషన్ లాల్ చూడగా ఇంట్లో భార్యకుమారుడు లేకపోవడంతో ఆందోళన చెంది ఇరుగుపొరుగు వెతికినా ఆచూకీ తెలవకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయించారు. భర్త కిషన్ లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో సంఘటనలో...

బయటికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట, శిరిడిహిల్స్ ప్రాంతంలో అంబికా,రాజేష్ దంపతులు నివసిస్తున్నారు.ఈమె తండ్రి 72 ఏండ్ల నరసయ్య శ్రీపతి గత సంవత్సరం నవంబర్ 9 న ఇంటి నుండి బయటకు వెళ్ళొ స్తానని చెప్పి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపో వడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మరో సంఘటనలో..

భార్యభర్తల గొడవ కారణంగా భర్త ఇల్లు వదిలి వెళ్ళిపోయిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఎడగొటి పద్మ సాయిలు భార్య భర్తలు ఎల్లమ్మబండ సమీపంలోని బాలయ్య బస్తీలో నివాసముంటున్నారు. భర్త సాయిలు ఏం పని చేయకుండా జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. తరచు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవని ఒకరోజు పుల్లుగా మద్యం తాగి వచ్చి ఇష్టం వచ్చినట్టు కొట్టాడని పద్మ ఫిర్యాదులో పేర్కొంది. గత సంవత్సరం మే నెల 27 న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా సాయిలు వెళ్లిపో యాడు.ఎంత వెతికిన ఆచూకీ తెలియ కపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయిం చారు. ఈ మేరకు భార్య పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



స్వర్ణగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రాణ ప్రతిష్ట





నవతెలంగాణ-బేగంపేట్

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పగిడిపల్లిలో 22 ఎకరాల్లో అత్యంత సుందరంగా రూపుదిద్దుకున్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి స్వర్ణగిరి అని నామకరణం చేశారు. త్రిదండి చినజీయర్ స్వామి బుధవారం ఈ ఆలయంలో స్వామివారికి ప్రాణప్రతిష్ఠ చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త మానేపల్లి రామారావు ఈ ఆలయాన్ని నిర్మించారు.

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి నూతన దేవాలయం తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి సమీపంలో నిర్మించారు. ప్రవర్తకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో,ప్రముఖ వ్యాపారవేత్త శ్రీమాన్ మానేపల్లి రామారావు, వారి ధర్మపత్ని విజయ లక్ష్మీ పుణ్య దంపతుల దివ్య సంకల్పానుసారముగా వారి కుమారులు శ్రీమాన్ మానేపల్లి మురళీకృష్ణ, శ్రీమాన్ మానేపల్లి గోపీకృష్ణ గారల నేతృత్వం లో అత్యంత సుందరంగా ఈ ఆలయం నిర్మించారు. మానేపల్లి కుటుంబం వారి స్వంత భూమి సుమారు 22 ఎకరాల ప్రాంగణం లోని "స్వర్ణగిరి" అని నామకరణం గావించబడిన కొండ మీద శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం శ్రీ పాంచరాత్ర ఆగమ, తెన్నాచార్య సంప్రదాయమును అనుసరిస్తూ, ప్రాచీన శిల్ప శాస్త్ర రీతులను అవలం బిస్తూ సువిశాలముగా "యాదాద్రి తిరుమల దేవస్థానం" పేరుతో రూపుదిద్దుకున్నది.

పల్లవ, విజయ నగర, చోళ , చాళుక్య శిల్ప రీతులతో, ప్రాకారానికి నాలుగు వైపులా నాలుగు రాజగోపురాలతో, సువిశాలమైన మండపాలతో, 5 అంతస్తుల విమాన గోపురం తో కూడిన గర్భాలయంలో, సుమారు 12 అడుగుల ఎత్తైన బృహత్ విగ్రహ రూపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఉన్న ఈ క్షేత్రమ్ తెలంగాణలోని అతిపెద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం గా చెప్పుకోవచ్చు.

శ్రీవారితో పాటుగా శ్రీ పద్మావతి దేవి, శ్రీ గోదా దేవి, శ్రీ మదన గోపాల కృష్ణ స్వామి, శ్రీ గరుడాల్వార్, శ్రీరామానుజాచార్య ఉపాలయాలు నిర్మించారు. దేవాలయ ఆవరణలో మనోభీష్ట ఫలకం ప్రత్యేక ఆకర్షణ, బ్రహ్మోత్సవాల కనుగుణంగా విశాలమయిన మాడ వీధులతో, రథశాలతో పాటు 40 అడుగుల ఎత్తైన ఛూడ చక్కటి రథము రూపు దిద్దుకున్నది. సుమారు 27 అడుగుల ఏకశిలా ఆంజనేయ స్వామి వారి దివ్య మూర్తి, శ్రీ లక్ష్మి నారసింహ స్వామి, శ్రీ భూ వరాహ స్వామి, వకులమాత, హంపి శిల్పరీతులతో నిర్మితమైన విశాలమైన పుష్కరిణి, అందులో నాలుగు వేదాలకు ప్రతీకలైన వేదమూర్తుల విగ్రహాలు.

ఈ ఆలయం ప్రాణప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి కరకమలముల మీదుగా జరిగాయి.గురువారం ఉదయం గం 11-06 నిమిషములకు ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు.

ద్వారకా ఆలయాన్ని సందర్శించిన గుడి మధుసుధన్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్



గుజరాత్‌లోని ద్వారక శ్రీకృష్ణుని ఆలయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసుధన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుని దివ్య క్షేత్రాలలో ఇది అతి విశిష్టమైంది అన్నారు. ఈ ఆలయం భారదేశంలోని పవిత్రమైన చార్‌ధాం హిందూ భక్తియాత్రలో ఒకటిగా భావించబడుతుందన్నారు. గుజరాత్ లోని ఈ దివ్యధామం ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు అగోరి గురు రాజా స్వామి, గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి దంపతులు(జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్), పొద్దుటూరు శోభారాణి వెంకటేష్ గుప్తా(బోడుప్పల్ కార్పొరేటర్), రామాంజమ్మ సాయి రెడ్డి దంపతులు తదితరులు నిర్వహించారు.

మౌలాలిలో 'నారిశక్తి వందన్'

నవతెలంగాణ-నేరేడ్ మెట్



మౌలాలి డివిజన్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం 'నారిశక్తి వందన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్ లో నరేంద్ర మోడీ నారి శక్తి వందన్ పేరుతో మహిళలకు వందన కార్యక్రమాన్ని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతీ పార్ల మెంట్ నియోజకవర్గంలో జరపగా, భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్ల మెంటు నియోజక వర్గం లోని మౌలాలి లో నిర్వ హించినట్లు ఆమె చెప్పా రు. గత పది సంవత్సరా లుగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు, ట్రిపుల్ తలాక్ లాంటి చట్టాలే కాకుండా, మహిళల స్వాభిమాన హక్కులు కాపాడడానికి ఎన్నో పథ కాలను ప్రవేశపెట్టారని తెలిపారు.మల్కాజిగిరిలో ఈటెల రాజేంద్రని గెలిపించాలని కార్పొరేటర్, మహిళలను కోరారు. మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎస్ వెంకటేష్, మౌలాలి సీనియర్ నాయ కుడు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు, మోహన్ యాదవ్, మహిళా అధ్య క్షురాలు రాధాబాయి, భబితా దూబే,పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఒక్క రోజులో గాజాలో 86మంది పాలస్తీనియన్లు మృతి

గాజా : గాజాలో గత ఐదు మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంలో మంగళవారం ఒక్క రోజు వ్యవధిలో 86మంది పాలస్తీనియన్లు మరణించారు. సెంట్రల్, దక్షిణ గాజాల్లో ఇజ్రాయిల్ బలగాలు బాంబులు, శతఘ్ని దాడులతో విరుచుకుపడ్డాయి. రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లోని లక్ష్యాలపై కూడా సైన్యం దాడులకు పాల్పడింది. ఖాన్ యూనిస్‌లోని అల్ ఖరారా ప్రాంతంలో బాంబు దాడుల్లో ఇద్దరు మృతి చెందగా, అనేకమంది గాయపడ్డారు. ఉత్తర గాజాలో మొత్తంగా జనాలు లేకుండా నిర్వీర్యం చేయాలని ఇజ్రాయిల్ భావిస్తోందని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దాడులను ఉధృతం చేయడం, కరువు కాటకాలు పెచ్చరిల్లేలా చేయడం వల్ల ఉత్తర గాజా నుండి ప్రజలు తరలివెళ్లిపోవాలని చూస్తున్నారని పాలస్తీనా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇప్పటికి 152 రోజుల నుండి గాజాపై ఇజ్రాయిల్ ఊచకోతకు పాల్పడుతోందని తెలిపింది. ఉత్తర గాజాలో ఐదు లక్షలమందికి పైగా ప్రజలు అత్యంత భయంకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారని పేర్కొంది. అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న బాంబు దాడులు, ముంచుకొస్తున్న దుర్భిక్షంతో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపింది.

2021లో 45మంది యూదు యాత్రికులు చనిపోవడానికి దారి తీసిన ఘటనకు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు వ్యక్తిగత బాధ్యతను వహించాలని ఈ ఘటనపై దర్యాప్తు జరిపిన కమిటీ తేల్చి చెప్పింది. దీంతో నెతన్యాహుపై ఒత్తిడి పెరుగుతోంది. యాత్రా స్థలంలో కల్లోల పరిస్థితులు నెలకొంటాయని నెతన్యాహు కార్యాలయాన్ని ముందుగానే హెచ్చరించారని, కానీ వాటిని పరిష్కరించడానికి సరైన చర్యలు తీసుకోలేదని దర్యాప్తు కమిటీ భావించింది. లెబనాన్ సరిహద్దుల్లో మౌంట్ మిరాన్ వద్ద రబ్బీ సమాధికి 2021 ఏప్రిల్‌లో జరిగిన యాత్రా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ యాత్రలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. ఇప్పటికే గాజాలో యుద్ధాన్ని ఆపాలంటూ పశ్చిమ మిత్ర దేశాల నుండి ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న నెతన్యాహుకు ఇది మరో ఎదురు దెబ్బ.

పాక్ మాజీ ప్రధాని జుల్ఫీకర్ భుట్టోకు న్యాయం జరగలేదు

- 44ఏండ్ల నాటి ఉరిశిక్ష కేసులో పాకిస్తాన్ సుప్రీం రూలింగ్

ఇస్లామాబాద్ : 44ఏండ్ల నాటి హత్య కేసులో ఉరిశిక్ష పడిన పాకిస్తాన్ మాజీ ప్రధాని జుల్ఫీకర్ అలీ భుట్టోకు న్యాయం జరగలేదని పాకిస్తాన్ సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. 12ఏండ్ల క్రితం దేశాధ్యక్షుడు జర్దారీ చేసిన ప్రస్తావనపై విచారణ ముగించిన అనంతరం ప్రధాన న్యాయమూర్తి క్వాజి ఫాయిజ్ ఇసా మాట్లాడుతూ, ఆనాటి కేసు విచారణ సందర్భంగా ఆయనపై సక్రమంగా, పారదర్శకంగా విచారణ జరిగిందని, అనుసరించాల్సిన పద్ధతులన్నీ అనుసరించారని తాము భావించడం లేదని చెప్పారు.

1979 ఏప్రిల్ 4న రావల్పిండిలోని ఒక జైల్లో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) వ్యవస్థాపకుడైన భుట్టోను ఉరి తీశారు. రాజకీయ ప్రత్యర్థి హత్యలో ప్రధాన పాత్ర పోషించారంటూ సుప్రీం కోర్టు ఆయన్ని దోషిగా పేర్కొంది. ఆ తర్వాత రెండు మాసాలకు ఉరిశిక్ష అమలైంది. జుల్ఫీకర్ భుట్టోను సైనిక నియంత జనరల్ మహ్మద్ జియా ఉల్ హక్ అధికారం నుంచి తొలగించిన రెండేండ్ల తర్వాత ఆయనకు ఉరిశిక్ష పడింది.

భుట్టోపై నమోదైన హత్య కేసు విచారణ సక్రమంగా జరిగిందో లేదో చెప్పాలంటూ సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని జుల్ఫీకర్ భుట్టో అల్లుడు అసిఫ్ అలీ జర్దారీ 2011లో దేశాధ్యక్షుడిగా వున్న సమయంలో కోరారు. దానిపై ఏళ్ళ తరబడి సాగిన విచారణను ముగిస్తూ బుధవారం సుప్రీం ఏకగ్రీవంగా పై రూలింగ్ ఇచ్చింది. జుల్ఫీకర్ ఉరితీతను ఆనాడు దేశంలోని పలువురు న్యాయ నిపుణులు తీవ్రంగా ఖండించారు. సైనిక పాలన ఆధ్వర్యంలో ఇది జ్యుడీషియల్ హత్య అని విమర్శించారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల బరి నుంచి నిక్కీ హేలీ అవుట్ !

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పార్టీల అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటమి పాలవడంతో నిక్కీ హేలీ ఎన్నికల బరి నుండి వైదొలగనున్నారని ఆమెకు సన్నిహితంగా వున్న వర్గాలు వెల్లడించాయి. దీంతో 2024 రిపబ్లికన్ నామినేషన్ కోసం మిగిలివున్న చివరి అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కానున్నారు. ఈ మేరకు దీనిపై ప్రకటన వెలువడే అవకాశం వుంది. అయితే ట్రంప్ అభ్యర్థిత్వాన్ని ఆమె ధృవీకరించాలనుకోవడం లేదని ఆ వర్గాలు తెలిపాయి. అందుకు బదులుగా తనకు మద్దతునందించిన మోడరేట్ రిపబ్లికన్లు, ఇండిపెండెంట్ ఓటర్ల తోడ్పాటును సంపాదించాల్సిందిగా ట్రంప్‌కు సూచిస్తారని భావిస్తున్నారు. దక్షిణ కరొలినా మాజీ గవర్నర్, ఐక్యరాజ్య సమితిలో మాజీ రాయబారి అయిన నిక్కీ హేలీ గతేడాది ఫిబ్రవరిలో ట్రంప్‌కు ప్రత్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె పోటీ నుండి వైదొలగుతున్న నేపథ్యంలో మళ్ళీ బైడెన్‌తో ట్రంప్ పోటీ అవకాశాలు వున్నాయి. ఈ నెలాఖరులో ప్రకటించనున్న రిపబ్లికన్ నామినేషన్‌ను సంపాదించుకోవాలంటే దాదాపు 1215 మంది ప్రతినిధులు అవసరం. ట్రంప్ ఆ దిశగానే పయనిస్తున్నారు. అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరుపున డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మోంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మోంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. మరోవైపు డెమోక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే, లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది.

ఎట్టకేలకు సీబీఐకి షాజహాన్ అప్పగింత

కోల్‌కతా : సందేశ్‌ఖలి దురాగతాల కేసులో నిందితుడు, టీఎంసీ నాయకుడు షేక్ షాజహాన్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు ఎట్టకేలకు బుధవారం సాయంత్రం సీబీఐ అధికారులకు అప్పగించారు. బుధవారం సాయంత్రం 4.15గంటల కల్లా ఎట్టి పరిస్థితుల్లో షాజహాన్‌ను, కేసు వివరాలను కల్‌కత్తా హైకోర్టు డెడ్‌లైన్ విధించిన నేపథ్యంలో పోలీసులు అప్పగించకతప్పలేదు. దీంతో రెండు రోజులుగా బెంగాల్ ప్రభుత్వం, సీబీఐ మధ్య కొనసాగిన హైడ్రామాకు తెరపడినట్లయింది. వాస్తవానికి ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను కలకత్తా హైకోర్టు మంగళవారమే సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే షాజహాన్‌ను మంగళవారం సాయంతం 4:30 గంటల్లోగా సీబీఐఐ కస్టడీకి అప్పగించాలని కూడా పశ్చిమ బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. దీనికి నిరాకరించిన మమతా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే తాము తక్షణమే దీనిపై విచారణ జరపలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. దీంతో షాజహాన్‌ను అదుపులోకి తీసుకునేందుకు సీబీఐ అధికారులు కోల్‌కతాలోని సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా షాజహాన్‌ను అప్పగించేందుకు బెంగాల్ పోలీసులు నిరాకరించారు. దీంతో బుధవారం మరోసారి సీబీఐ హైకోర్టును ఆశ్రయించింది. పోలీసుల తీరును వివరించడంతో పాటు సీఐడీపై కోర్టు ధిక్కార కేసు నమోదు చేయాలని కోరింది. సుప్రీంకోర్టు దీనిపై ఎలాంటి స్టే విధించకపోవడంతో బెంగాల్ పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు.. బుధవారం సాయంత్రం 4.15 గంటల కల్లా నిందితుడిని సీబీఐకి అప్పగించాల్సిందేనని ఆదేశించింది. దీంతో బుధవారం సాయంత్రం షాజహాన్‌తో పాటు కేసుకు సంబంధించిన వివరాలన్నింటినీ బెంగాల్ పోలీసులు సీబీఐకి అప్పగించారు.

చంద్రునిపై అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చైనా, రష్యా సన్నాహాలు

మాస్కో : చంద్రునిపై అణు విద్యుత్ ప్లాంట్‌ను 2033-2035 మధ్య కాలంలో ఏర్పాటు చేసే ప్రణాళికపై రష్యా, చైనాలు చర్చలు జరిపినట్లు రష్యా రోదసీ సంస్థ రాస్‌కాస్మోస్ అధినేత యూరి బొరిసొవ్ మంగళవారం ప్రకటించారు. మాస్కోలో ప్రపంచ యువజన ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆటోమేటికల్‌గా, రోబో సాధనాలను ఉపయోగించి ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు తెలిపారు. చంద్రునిపై పరిశోధనలకు గానూ అంతర్జాతీయ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు చైనా, రష్యాల మధ్య అవగాహనా ఒప్పందంపై 2021 మార్చిలో సంతకాలు జరిగాయి.

హాస్టల్ కాదు.. జైలే

ఆంక్షలు, నిర్బంధాల నడుమ దుర్భర జీవనం

కానరాని పారిశుధ్యం... వేధిస్తున్న అనారోగ్యం

- మహిళా కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్న 'ఫాక్స్‌కాన్'



న్యూఢిల్లీ : 2020 జనవరిలో తమిళనాడులోని ఓ చిన్న గ్రామం నుండి ఏడుగురు మహిళలు ఉద్యోగ ఇంటర్వ్యూ కోసం చెన్నయ్ బయలు దేరారు. వారిలో 21 సంవత్సరాల రాధ కూడా ఉంది. ఆమె 12వ తరగతి వరకూ చదువుకుంది. మొబైల్ ఫోన్ల తయారీ యూనిట్‌లో పని చేసేందుకు ఒక కంపెనీ ఉద్యోగులను తీసుకుంటోందని, జీతం బాగా ఇస్తారని స్నేహితురాలు ఆమెకు చెప్పింది. అంతేకాదు ... ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని కూడా తెలిపింది. చివరికి చెన్నయ్ శివారులో ఉన్న శ్రీ పెరంబదూర్‌లో రాధకు ఉద్యోగం దొరికింది.

అదో ఫ్యాక్టరీ. అందులో వందలాది మంది పని చేస్తుంటారు. వారిలో రాధ వంటి మహిళలే ఎక్కువగా ఉన్నారు. వారంతా టేబుల్స్ ముందు కూర్చొని ఐఫోన్లను అసెంబ్లింగ్ చేస్తారు. ప్రపంచంలోనే రెండో సం పన్న టెక్ కంపెనీ అయిన యాపిల్ అత్యంత ఖరీదైన ఐఫోన్లను తయారు చేస్తున్న విషయం తెలిసిందే. వాటినే వీరంతా అసెంబ్లింగ్ చేస్తుంటారు. ఈ ఫ్యాక్టరీని తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ కంపెనీ నడుపుతోంది. ఇది ప్రపంచంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేస్తున్న అతి పెద్ద కంపెనీ. శ్రీ పెరంబదూర్‌లో ఇదొక్కటే కాదు. ఎలక్ట్రానిక్స్, ఆటో విడి భాగాలు, రసాయనాలు తయారు చేసే 500కుపైగా కంపెనీలు ఉన్నాయి. గత రెండు దశాబ్దాల కాలంలో ఆదో పెద్ద పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చెందింది.

అడుగడుగునా ఆంక్షలే

ఫాక్స్‌కాన్‌లో రాధ చేరేటప్పటికి అక్కడ పదిహేను వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ప్లాంటులో పనిచేసే వారిలో 80% మంది మహిళలే. ప్రారంభం లో రాధ తన పనిని ఇంతో ఇష్టంగా చేసింది. సంపాదించిన డబ్బుతో సోదరుడి కాలేజీ ఫీజులు కట్టింది. రాధకు కంపెనీ హాస్టల్ లో వసతి కల్పించారు. అక్కడే సమస్యలు మొదలయ్యాయి. ఓ గదిలో ఐదుగురితో కలిసి రాధ ఉండేది. ఆ హాస్టల్ ఫ్యాక్టరీకి చాలా దూరం. అక్కడి భోజనం ఆమెకు రుచించేది కాదు. సౌకర్యాలు కూడా ఘోరంగా ఉండేవి.

ఫ్యాక్టరీలో సమయపాలన తప్పనిసరి. హాస్టల్‌లో ఉంటున్న వారిని సోమవారం నుండి శనివారం వరకూ ఫ్యాక్టరీకి వెళ్లేందుకు తప్ప బయటికి అనుమతించే వారు కాదు. ఆదివారం మాత్రం ఉదయం ఏడు గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకూ తిరగవచ్చు. మిగిలిన రోజుల్లో బయటికి వెళ్లాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే.

కార్మికులపై ప్రేమతో కంపెనీ వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తోందని అనుకుంటే పొరబాటే. హాస్టల్‌లో ఉంచితే వారంతా కంపెనీ నియంత్రణలోనే ఉంటారన్న దూరాలోచనతోనే కంపెనీ ఈ వసతులు కల్పిస్తోంది. ఇది ఓ రకంగా జైలు వంటిదేనని తమిళనాడు సీఐటీయూ డిప్యూటీ సెక్రటరీ ఎస్. కన్నన్ వ్యాఖ్యానించారు. కార్మికులు ఉండే హాస్టల్‌లో ఇతరులు ప్రవేశించడం దాదాపు అసంభవం. పెద్ద ఎత్తున సిబ్బంది కాపలా కాస్తుంటారు. హక్కుల కార్యకర్తలు వెళ్లాలన్నా కష్టమే. మీడియాతో మాట్లాడవద్దని కార్మికులపై ఆంక్షలు విధిస్తారు.

నిబంధనలు బేఖాతరు

కేవలం అసెంబ్లింగ్‌కే కార్మికులు పరిమితం కావడంతో ఇతర రకాల నైపుణ్యాలు లభించడం లేదు. పదోన్నతులు తక్కువగా ఉంటాయి.కంపెనీలో పని చేసినంత కాలం తమకు భవిష్యత్తు ఉండదని పలువురు కార్మికులు పెదవి విరిచారు. అప్పులు తీర్చడానికో,పెళ్లి ఖర్చులకో విధిలేక అనేక మంది పనులకుహాజరవుతున్నారు. ఇళ్లకు వెళ్లేందుకు కూడా కార్మికులను అనుమతించరు. అత్యవసర పరిస్థితుల్లో సైతం రెండు రోజులకు మించి సెలవు ఇవ్వరు. కార్మికుల ప్రయోజనాల కోసం తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న నియమ నిబంధనలను ఫాక్స్‌కాన్ ఖాతరు చేయడం లేదు. పర్మినెంట్ ఉద్యోగం అనే మాటే అక్కడ వినపడదు. ఉద్యోగులతో 11 నెలలు పని చేయించుకొని, ఒక నెల విరామం ఇచ్చి, మళ్లీ పనిలోకి తీసుకుంటారు. దీంతో వారు అనేక ప్రయోజనాలు కోల్పోతున్నారు.

పని ఒత్తిడి..అనారోగ్యం

ఫ్యాక్టరీలో ఎనిమిదిగంటలు పని చేయాల్సి ఉండగా అధికారులు తరచూ షిఫ్టులు మారు స్తారు. దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అసెంబ్లీ లైన్ ముందు గంటల తరబడి కూర్చొని ఫోన్లలో నట్లు బిగించాల్సి ఉంటుంది. వేర్వేరు విడిభాగాలను అసెంబ్లింగ్ చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఉద్యోగి రోజుకు ఐదు వందల ఫోన్లపై పని చేయాలి. దీంతో నిరంతరం పని ఒత్తిడి తప్పడం లేదు. గంటల తరబడి ఒంగి పని చేయాల్సి రావడంతో వెన్ను నెప్పి, మెడ నొప్పి సర్వసాధారణమై పోయాయి. జుట్టు ఊడిపోతోంది. పని మధ్యలో 45 నిమిషాల విరామం లభిస్తుంది. భోజనం చేయాలన్నా ,రెస్ట్‌రూముకు వెళ్లాల న్నా అప్పుడే. ఒకవేళ మధ్యలో పని వదిలేసి వెళితే ఆ తర్వాత ఒత్తిడి అధికమవుతుంది. పని మధ్యలో టాయిలెట్‌కు వెళితే సూపర్ వైజర్లనుంచి ఛీత్కారాలు ఎదురవుతాయి.

సోనీతో ప్రారంభించి...

ఫాక్స్‌కాన్ కంపెనీ 2015లో మన దేశంలో ప్రవేశించింది. తొలుత సోనీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని పనిచేసింది. ఆ తర్వాత ఇతర కంపెనీలతో సంబంధాలు కొనసాగించింది. అదానీ గ్రూప్, జియోనీ కంపెనీ ఉత్పత్తులను మన దేశంలో తయారు చేసింది. ఆ తర్వాత యాపిల్ కోసం ఐఫోన్ల తయారీని ప్రారంభించింది. ఈ కంపెనీలో పనిచేసే వారిలో చాలా మంది శ్రీపెరంబదూర్‌కు చెందిన వారు కాదు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వారే. ఎనిమిది వేల మంది పనిచేస్తున్న నోకియా కంపెనీ కానీ, 10,000-12,000 మంది పనిచేస్తున్న ఇతర కంపెనీలు కానీ హాస్టళ్లను ప్రారంభించలేదు. ఒక్క ఫాక్స్‌కాన్ మాత్రమే ఆ పని చేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఫాక్స్‌కాన్ ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టింది. 18-23 సంవత్సరాల మధ్య వయసున్న యువతులను ఎలక్ట్రానిక్స్ పనివారిగా చేర్చుకొని వారితో వెట్టి చాకిరీ చేయిస్తోంది. తక్కువ వేతనాలు ఇచ్చినా వారు నోరు మెదపరు. పైగా మహిళలైతే ఇలాంటి పనులను శ్రద్ధతో చేస్తారు.

శ్రీపెరంబదూర్‌లో కార్మికుల కోసం కాంట్రాక్ట్ సంస్థలు, ఫాక్స్‌కాన్ కంపెనీ డార్మెటరీ ఏర్పాట్లు చేశాయి. హాస్టల్‌ను ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. హాస్టల్‌లో ఉంటున్న మహిళలు గతంలో ఎన్నడూ కుటుంబాన్ని వదిలి ఉండలేదు. జీవనోపాధి కోసం వారంతా బయటికి రావాల్సి వస్తోంది.

పరిస్థితులు అధ్వానం

శ్రీపెరంబదూర్‌లో గతంలో ఇంజినీరింగ్ కళాశాలలు ఉండేవి. కానీ అవి గత కొన్ని సంవత్సరాల్లో మూత పడ్డాయి. ఇప్పుడు వాటినే డార్మెటరీలుగా ఉపయోగిస్తున్నారు. ఇవి ఫ్యాక్టరీకి చాలా దూరంలో ఉంటాయి. అక్కడికి వెళ్లాలంటే గంటకు పైగా సమయం పడుతుంది. హాస్టల్ లో ఉండే వారి పరిస్థితి నరకాన్ని తలపిస్తోంది. ఫ్యాక్టరీలో పనిగంటలు ముగిసిన తర్వాత వారు హాస్టల్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. స్థానికులతో కానీ, పురుష కార్మికులతో కానీ మాట్లాడకూడదు. హాస్టల్‌లో పెట్టే ఆహారం దారుణంగా ఉంటుందని రాధ చెప్పింది. ఉడికీఉడకని భోజనం ఏ మాత్రం రుచిగా ఉండదని వాపోయింది. వారానికి ఒక రోజు మాత్రం మాంసాహారం పెడతారు. గుడ్లు కూడా ఇవ్వరు. ఇక మరుగుదొడ్ల సంగతి చెప్పనక్కరలేదు. అవి అపరిశుభ్రతకు నిలయంగా ఉంటాయి. హాస్టల్‌లో నివసించే వారంతా తప్పనిసరి పరిస్థితుల్లో వాటినే ఉప యోగించుకోవాల్సి వస్తోంది. డార్మెటరీలలో నీటి సౌకర్యం కూడా సరిగా ఉండదు. నీటిని వదిలే వరకూ కార్మికులు ఎదురు చూడాల్సిందే. అది కూడా అందరికీ సరిపోదు. స్నానప గదులు, మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి అవసరమైన నీరు కూడా దొరకదు. కొందరు మహిళా కార్మి కులు ఫ్యాక్టరీకి వెళ్లిన తర్వాత కాలకృత్యాలు తీర్చుకుంటా రు. అపరిశుభ్ర వాతావరణం, పారిశుధ్య లోపం కారణంగా మహిళా కార్మికులు తరచుగా అనారోగ్యానికి గురవుతు న్నారు. 2021లో ఫుడ్ పాయిజ నింగ్ కారణంగా 250 మందికి పైగా కార్మికులు ఆస్పత్రి పాలయ్యారు. దీనిపై ఆగ్రహించిన ఫ్యాక్టరీ కార్మికులు చెన్నయ్-బెంగళూరు రహదారిపై బైఠాయించి, ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని వారంతా ఫిర్యాదు చేశారు. కార్మికుల నిరసన తర్వాత కొద్ది రోజులు ఫ్యాక్టరీని మూసేశారు. పరిస్థితిని చక్కదిద్దుతామని అధికారులు హామీ ఇవ్వడంతో తిరిగి పనులు ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదని కొందరు మహిళా కార్మికులు తెలిపారు. హాస్టల్ జీవితంతో విసిగి వేసారిపోయిన కొందరు మహిళా కార్మికులు వేరేగా ఇళ్లను అద్దెకు తీసుకొని ఉంటున్నారు.

పాలేరు పాతకాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి

- ఒక్క తడికి నీళ్లిచ్చినా వేల ఎకరాల వరి పంట చేతికి అందుతుంది
- ఎండిన పంటలకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించాలి
- జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా.. నీరు రావడం లేదు : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు



నవతెలంగాణ -కూసుమంచి

పాలేరు రిజర్వాయర్ పాత కాలువ పరిధిలో నీళ్ల లేక వేల ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే పాత కాలువకు నీటిని విడుదల చేసి, పొట్ట దశలో ఉన్న పంటలను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. ఇప్పటికే నీళ్ళు లేక ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మల్లేపల్లి, జక్కేపల్లి, పెరిక సింగారం గ్రామాల్లో పాత కాలువ ద్వారా నీళ్ల అందక ఎండిన పొలాలను, ఎండిన కాలువ, వాగులను రైతు సంఘం నాయకులు, ఆయకట్టు రైతులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెరిక సింగారం గ్రామంలోని ఎండిన పొలాల దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాలువకు నీళ్ల వస్తాయన్న ఆశతో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో సుమారు పదివేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని, ప్రస్తుతం వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయన్నారు. ఆయకట్టు పరిధిలో రైతులు ఒక్కొక్క ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టినా నీరు అందక ఇప్పటికే కొన్ని వేల ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండుతున్న పంటల్లో పశువులను మేపుతున్నారని వాపోయారు. ప్రస్తుతం పాలేరు జలాశయం నీటిమట్టం 11 అడుగులుగా ఉందని, గతంలో 9 అడుగులు నీళ్ళున్నా పాత కాలువకు నీరు అందించి రైతన్నలను ఆదుకున్నారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా నీళ్ల విడుదల చేయకుండా పంటలను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు స్పందించి పాత కాలువ పరిధిలోని పంటలకు నీటిని విడుదల చేసి రక్షించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయకట్టు రైతులు కలిసినప్పుడు తేదీల వారిగా చెప్పండి, నీళ్ల పంటలకు అందిస్తానని హామీ ఇచ్చారని, నేడు నీళ్ల లేవంటూ రైతన్నలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

ఇప్పటికే నీళ్ల లేక ఎండిపోయిన వరి పొలాలకు ప్రభుత్వమే బాధ్యత వహించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు, ముకుంద రెడ్డి, మండల నాయకులు మూడు గన్యా నాయక్, కర్ణ బాబు, పందిరి వీరారెడ్డి, మల్లేపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి చీలంచర్ల రాధాకృష్ణ పాల్గొన్నారు.

హర్యానాలో నైట్ షిఫ్టులో పనిచేసేందుకు అమెజాన్ ఇండియా మహిళలకు అవకాశం

నవతెలంగాణ - హైదరాబాద్



అమెజాన్ ఇండియా హర్యానాలోని దాని పెద్ద సార్ట్ సెంటర్లో ఉమెన్ ఇన్ నైట్ షిఫ్ట్ (విన్స్)ని ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. అమెజాన్ ప్రస్తుత కార్యక్రమాలతో పాటు , విన్స్ అనేది మహిళలకు సురక్షితమైన, సహాయక పని వాతావరణాన్ని అందించేలా రూపొందించింది. వివిధ షిఫ్టులలో పని చేసేందుకు పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన అవకాశాలను అందిస్తూ, అందరినీ కలుపుకొని పోవడాన్ని సమర్థించేలా ఈ విధానాన్ని కంపెనీ జారీలోకి తీసుకువచ్చింది. ఈసందర్భంగా అమెజాన్ ఇండియాలోని హెచ్ఆర్, ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ లిజు థామస్ మాట్లాడుతూ.... కార్యాలయంలో మహిళలు ఎదుర్కొనే అడ్డంకులను పరిష్కరించడంతో పాటు, వారికి సమాన అవకాశాలను సృష్టిస్తున్నామని తాము ధీమాతో ఉన్నామన్నారు. మహిళలు రాత్రి షిఫ్టులలో పని చేసేందుకు మద్దతు ఇస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు. విన్స్ ప్రారంభించడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, తమ ఉద్యోగులు, సహచరులకు సురక్షితమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. రాత్రి షిఫ్టులలో పని చేసే వారికి రవాణా సౌకర్యాలు, పని చేసే వారి కోసం మెరుగైన 1న భద్రతా ఏర్పాట్లు వంటి సమగ్ర చర్యలతో, తమ సహచరుల భద్రత, శ్రేయస్సుకు తాము ప్రాధాన్యతని స్తామన్నారు.

కోయి బాత్ చలేలో 'హటక్' కథ తెలుగువారికి అలరిస్తుంది: సదియా సిద్ధిఖీ

నవతెలంగాణ - హైదరాబాద్

సుప్రసిద్ధ చలనచిత్ర, థియేటర్, టెలివిజన్ నటి సదియా సిద్ధిఖీ మానవ అనుభవంలోని అనేక ఛాయలను ప్రతిబింబించే లేయర్డ్ పాత్రలకు ఆకర్షితులయ్యారు. జీ థియేటర్ సాహిత్య సంకలనం 'హటక్'లో మాంటో క్లాసిక్ ఫెమినిస్ట్ కథ 'హటక్'ని వివరించడానికి ఆమె ఇష్టపడటానికి ఇదే కారణం. ప్రేమ, గౌరవం కోసం వెతుకుతున్న ఒక సెక్స్ వర్కర్ సుగంధి వాయిస్గా మారి, ఆమెలోని నటిని సవాలు చేసింది. ఈ కథ ఇప్పుడు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని ప్రేక్షకులకు కన్నడ, తెలుగులో అందుబాటులో ఉంటుందని ఆమె సంతోషిస్తున్నారు. ఆమె మాట్లాడుతూ, 'ప్రతి రాష్ట్రంలో గొప్ప సాహిత్యం ఉంది, ప్రపంచ ప్రేక్షకుల కోసం అన్ని సాహిత్యాలను బహుళ భాషలలోకి అనువదించాలని నేను భావిస్తున్నాను. మంటో కథ తన భాష రాని ప్రేక్షకులకు కూడా చేరువవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అన్నారు. 'హటక్ 'ను దక్షిణాది ప్రేక్షకులు ఆదరిస్తారని ఆమె నమ్ముతున్నారు. "ఇది పితృస్వామ్యం, మహిళలు, సెక్స్ వర్కర్ల అమానవీయత గురించి చాలా శక్తివంతమైన కథ.." అని అన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే లోతైన సమస్యలను లేవనెత్తడంలో థియేటర్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆమె నమ్ముతుంది. సీమా పహ్వా దర్శకత్వం వహించిన 'హటక్' జీ థియేటర్ సాహిత్య సంకలనం 'కోయి బాత్ "చలే'లో భాగం, మార్చి 10న ఎయిర్ టెల్ స్పాట్లైట్, డిష్ టివి రంగ్మంచ్ యాక్టివ్, కేర్ డి2హెచ్ రంగ్ మంచ్ యాక్టివ్ చూడవచ్చు.

ఎంజి మోటార్ ఇండియా సరికొత్త మోడల్స్ జెడ్ఎస్ ఇవి, కామెట్లు

నవతెలంగాణ - హైదరాబాద్

ఎంజి మోటార్ ఇండియా తన ఇవి పోర్ట్ ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, ఆశ్చర్యపరిచే విలువ ప్రమేయాల ద్వారా ఎంజి విలన శ్రీ మరింతగా అందుబాటులోకి తెస్తున్నట్టు ప్రకటించింది. ఈ కార్ల తయారీ కంపెనీ తన ప్రధాన ఉత్పత్తి అయన ఇవిల్లో క్రొత్త రూపాంతరం అయిన ఎక్సైట్ ప్రొ-ఎంజి జెడ్ఎస్ ను, డ్యూయల్ పేన్ పనోరమిక్ స్కై రూఫ్ , రూ.19.98 లక్షల ఆకర్షణీయమైన ధరకు అందుబాటులోకి తెస్తోంది. ఇంకా, ఎంజి మోటార్ ఇండియా -ఫాస్ట్ ఛార్జింగ్ అవకాశంతో ఎక్సైట్, ఎక్స్ క్లూసివ్ అనే రెండు కొత్త రూపాంతరాల్లో ఎంజి కామెట్ను అందుబాటులోకి తెస్తోంది. స్మార్ట్ ఇవి - ఎంజి కామెట్ శ్రేణి రూ.6.98 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. భారతదేశపు మొదటి ఎలెక్ట్రిక్ ఎస్యువి, పవర్-పాక్ట్ మొబిలిటీ అనుభవాన్ని ఇస్తుంది. 75 కంటే ఎక్కువ ఫీచర్లతో, 50.3 కెడబ్ల్యుహెచ్ ప్రిస్మాటిక్ సెల్ ఐపి69కె రేటెడ్ విభాగంలో, ఎఎస్ఐఎల్-డి అండ్ యుఎల్ 2580 బాటరీతో, ఒక్క ఛార్జింగ్ తో 461 కిలోమీటర్ల సర్టిఫైడ్ రేంజ్లో, తక్కువ ఖర్చుతో గొప్ప ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ విభాగంలో మొదటిసారిగా జెడ్ఎస్ ఇవి-డిజిటల్ కీ లాకింగ్ను అందిస్తుంది.

దేవాలయాలకు నిధులు విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల నిర్వహణకు "స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఫర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్" పథకం కింద ప్రభుత్వం దేవాలయాలకు నిధులను విడుదల చేసింది. మెదక్ జిల్లా నాగసాని పల్లి ఏడుపాయల వన దుర్గామాత దేవాలయానికి రూ. 2 కోట్లు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవాలయానికి రూ. ఒక కోటిని ప్రభుత్వం విడుదల చేసింది.

11న భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

- ఈ ఏడాది 4.50 లక్షల గృహాల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం : మంత్రి పొంగులేటి వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇండ్లు లేని పేదవారి కోసం రాష్ట్రంలో ఈ ఏడాది 4.50 లక్షల ఇండ్లను నిర్మించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఈనెల 11న భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్టు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. హామీలు ఇవ్వడమే కాదు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమన్నారు. 'పేదవారికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే' అని అన్నారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని వ్యాఖ్యానించారు. తొమ్మిదిన్నరేండ్లపాటు రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఆ కర్తవ్యాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను, ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించేందుకు అవసరమైన కార్యచరణను ప్రారంభించిందని తెలిపారు. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ పథకాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నామని తెలిపారు. 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలనీ, హాలు, బెడ్ రూమ్‌తోపాటు వంటగది, బాత్‌రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపై ఇండ్లను మంజూరు చేస్తామనీ, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారులను ఎంపి చేస్తామని వివరించారు. ఇందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. పేదవారి సొంతింటి కల సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు సాకారం కాబోతున్నదని సంతోషం వ్యక్తం చేశారు.